FOR ADS......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :169 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ ఆదివారం- 08 - ఫిబ్రవరి - 2026

## ఈ నెల 8 నుంచి 18 వరకు శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



- శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు... సీఎం చంద్రబాబుకు ఆహ్వానం
- సీఎం చంద్రబాబును ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఆలయ ప్రతినిధులు
- భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం ఆదేశం
- మహానంది బ్రహ్మోత్సవాలకు కూడా ముఖ్యమంత్రికి అందిన ఆహ్వానం

అమరావతి : ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేశ్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు నేడు అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో మిగతా..2లో

## కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు: హరీశ్‌రావు



- కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.
- కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు.

సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 7 : కాంగ్రెస్ లపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. రెండున్నరేళ్లలో గజ్వేల్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ఫైర్ అయ్యారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ రోడ్డుకు గుంతలు కూడా పూడ్చలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే గజ్వేల్‌ని అభివృద్ధి చేశామని.. మిగతా..2లో

### సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు...
## కదిలిపోయిన పవన్ కల్యాణ్



2

- బురద రోడ్డుపై విద్యార్థుల ఆవేదన.. సోషల్ మీడియాలో వీడియో
- వీడియో చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గజ్జలవారిపల్లికి రూ.86 లక్షలతో తక్షణమే రోడ్డు మంజూరు
- కూటమి ప్రభుత్వంలో ఉదయగిరిలో రూ.55 కోట్ల రోడ్ల పనులు
- ఈ రోడ్డు మంజూరుతో విద్యార్థులు, రైతుల కష్టాలకు తెర

### కేసీఆర్‌ను కాపాడుతున్నారన్న రేవంత్ రెడ్డి...
# తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి

**కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్న**

- ముఖ్యమంత్రికి చేతకాక తమపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం
- మోదీని అడ్డుకోవడం కోసం సోనియా, కేసీఆర్ కుటుంబం కలిసిందన్న కిషన్ రెడ్డి
- కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటానంటే రేవంత్ రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని నిలదీశారు.



హైదరాబాద్: : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావులను ఎప్పుడు అరెస్టు చేస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రశ్నించడం తెలిసిందే. వారిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై కిషన్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రికి చేతకాక వారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కానీ బాధ్యతారాహిత్యంతో తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌తో కలిసి ఉన్నామని చెప్పుకోవాలని వ్యాఖ్యానించారు. కిషన్ రెడ్డి వల్లనో, కేంద్ర ప్రభుత్వం వల్లనో చర్యలు తీసుకోవడం లేదని మాపై నిందలు వేయవద్దని అన్నారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మిగతా..2లో

### రాజధాని అభివృద్ధికి కేంద్రం
# పూర్తి సహకారం

- 2026 బడ్జెట్‌లో ఏపీకి అనేక కేటాయింపులు జరిగాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.
- ఏపీలో తాగునీటి అవసరాల కోసం రూ.840 కోట్లు కేటాయించారన్నారు.



2లో

రాజమహేంద్రవరం, : ఫిబ్రవరి 7: కేంద్ర బడ్జెట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం కేంద్ర బడ్జెట్ 2026-27పై మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ కాదని, రాజకీయాలు పక్కనపెట్టి 140 కోట్ల మంది భారతీయుల కోసం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. 2014కు ముందు ప్రపంచంలో అత్యంత బలహీన దేశాల్లో భారత్ ఒకటిగా ఉండేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ (గ్రావీ వీశీఎఱ) నాయకత్వంలో ఇప్పుడు నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. 7 శాతం వృద్ధి రేటు సాధించేందుకు తయారీ రంగంపై ప్రధానంగా దృష్టి పెట్టారని అన్నారు.

# రామగుండం కార్పొరేషన్‌లో కారు ప్రచార గర్జన...

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రచారంతో రాజకీయ వేడి....
- రామగుండం కార్పొరేషన్‌పై బీఆర్ఎస్ కన్ను
- రామగుండంలో అభివృద్ధి వర్సెస్ మోసపు హామీలు
- రామగుండం రాజకీయాల్లో కలకలం
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటన చర్చనీయాంశం...





జేమ్స్ రెడ్డి (ఆకాంక్ష చీఫ్ ఎడిటర్) : తెలంగాణ తెచ్చిన స్ఫూర్తితో కారు గుర్తుని దీవించండి అంటూ ప్రజలకు మాజీ మంత్రి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 60వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరఫున ఆయన విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం నిర్వహించారు. రామగుండంతో అభినవ సంబంధం ఉన్న వ్యక్తిగా, సింగరేణి కార్మికుడిగా తన జీవన ప్రయాణాన్ని గుర్తు చేస్తూ, ఈ ప్రాంత ప్రజలతో తనకు అన్నదమ్ముల్లాంటి అనుబంధం ఉందని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. సింగరేణి బిడ్డగా కార్మిక జీవితంలో ఎదురైన కష్టాలు, సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచుతూ, అదే అనుభవం రామగుండం అభివృద్ధికి దోహదపడిందని వివరించారు. అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలకు

### బస్తర్ లో భయం పోయింది- ప్రభుత్వ చర్యల వల్ల
# మావోయిస్టులు లొంగిపోతున్నారు

- బస్తర్ లో పండుమ్ కార్యక్రమంలో రాష్ట్రపతి
- నక్సలిజంపై కీలక వ్యాఖ్యలు చేసిన ముర్ము



2లో

ఢిల్లీ : నక్సలిజం వల్ల యువత, గిరిజనులు, దళితులు భారీగా నష్టపోయారని అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాత్మక చర్యల వల్ల బస్తర్ లో భయం, అపనమ్మకం తొలగిపోయాయని తెలిపారు. అలాగే పెద్ద సంఖ్యలో నక్స్ లైట్లు లొంగిపోయారని పేర్కొన్నారు. అందరిలా సాధారణమైన జీవితం గడిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. శనివారం ఛత్తీస్ గఢ్ లోని జగదల్‌పుర్ లో మూడు రోజుల బస్తర్ 'పండుమ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఈ మేరకు మట్లాడారు. "బస్తర్ సహజ సౌందర్యం, సాంస్కృతిక సంపద ఎల్లప్పుడూ ప్రజలను ఆకర్షించాయి. కానీ దురదృష్టవశాత్తు నక్సలిజం అనే ముప్పు కారణంగా ఈ ప్రాంతం ఎన్నో సంవత్సరాలుగా నష్టపోయింది. అత్యధికంగా యువత, గిరిజనులు, దళితులే నష్టపోయారు.

### 60 సీట్లున్న బస్సులో 100 మంది
## ఎక్కితే గొడవలు కావా



2

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్న జగ్గారెడ్డి
- ఉచిత బస్సు పథకంపై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం
- ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ప్రభుత్వం హామీలను నెరవేరుస్తోందని వ్యాఖ్య

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. అయితే ఉచిత బస్సు పథకంతో మహిళలు ఘర్షణలకు దిగుతున్నారంటూ ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. 60 సీట్లు ఉన్న బస్సులో 100 మంది ఎక్కితే గొడవలు కావా అని వ్యాఖ్యానించారు.

### మోదీని చూసి ఓటేస్తే గల్లీ బీజేపీ నేతలు
# పనిచేయకపోతే ఆయన్ను అడగలేం కదా

- గులాబీ బాస్ కేసీఆర్ రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- వికారాబాద్ లో సీఎం పర్యటన
- గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేమని వెల్లడి



వివరాలు 2లో..

హైదరాబాద్: ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? రేవంత్ రెడ్డి నిలదీశారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.38 వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని అన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని, కేసీఆర్ మనోడు కాదని పరాయి వాడని పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారని, ఏపీ మాజీ మంత్రి రోజా పెట్టిన చేపలు పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారని ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తామని, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యిందని, కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి ప్రజాధనం వృథా చేశారని, గోదావరి జలాల ముసుగులో వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని విమర్శించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవేళ్లను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.

### సుమారు 3 వేల టన్నుల చెత్త పోగైనట్లు
# అధికారుల అంచనా



2లో

- మేడారం మహాజాతర ముగింపుతో భారీగా పేరుకుపోయిన వ్యర్థాలు
- శుభ్రం చేసేందుకు రంగంలోకి దిగిన 6 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు
- జంతు వ్యర్థాలు చూసి వాంతులొస్తున్నాయని కార్మికుల ఆవేదన
- వ్యర్థాల్లో 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాలు ఉండటంపై ఆందోళన

ఆకాంక్ష TGTEL/25/A1964 తెలుగు సంచలన దిన పత్రిక



మొదటి పేజి తరువాయి

## కేసీఆర్‌ను కాపాడుతున్నారన్న రేవంత్ రెడ్డి...

# తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటానంటే రేవంత్ రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది ముఖ్యమంత్రి, ఇక్కడి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. తన పేరు లేదా కేంద్రం పేరు చెప్పి రేవంత్ రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరని అన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్కరోజైనా రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీని అడ్డుకోవడం కోసం సోనియా గాంధీ కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఒక్కటయ్యాయని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# రాజధాని అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం

ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేందుకు ఏపీకి కేంద్రం సహకరిస్తుందని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని.. ప్రపంచ దేశాలు భారత్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నాయని కేంద్రమంత్రి వెల్లడించారు. గతంలో దేశవ్యాప్తంగా 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 164కు పెంచామని కేంద్రమంత్రి చెప్పారు. విమానాల తయారీకి బడ్జెట్‌లో అవకాశాలు కల్పించామని తెలిపారు. ఏపీలో తాగునీటి అవసరాల కోసం రూ.840కోట్లు కేటాయించారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రూ.13 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 52 ఎకరాల భూమి కేటాయించిందని, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి చెప్పారు. 2026 బడ్జెట్‌లో ఏపీకి అనేక కేటాయింపులు జరిగాయన్నారు. ఏపీలో నూతన రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.10,134 కోట్లు ప్రకటించారని, అమరావతి కోసం రూ.1,120 కోట్లు కేటాయించారని వివరించారు. అమరావతిలో ఇప్పుడు 24 గంటలూ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. కేంద్ర సహకారంతోనే గత 20 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ విజయాలు మరో 20 సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. 'పండ్లు కాసే సమయంలో కసాయి వాడికి అప్పగించవద్దు' అని అన్నారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని వ్యాఖ్యానించారు. గతంలో రాజధాని అంటే చెప్పుకోలేకపోయామన్నారు రామ్మోహన్ నాయుడు. పోలవరాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.13 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు. ఇటీవల జనవరిలో విశాఖ స్టీల్ ప్లాంట్ తొలిసారిగా రూ.52కోట్ల లాభాలు సాధించిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు...

# కదిలిపోయిన పవన్ కల్యాణ్

అమరావతి : "పవన్ సర్.. రోజూ బురదలో నడుస్తూ స్కూలుకు వెళ్లలేకపోతున్నాం. దయచేసి మా ఊరికి రోడ్డు వేయండి" అంటూ విద్యార్థులు చేసిన విన్నపం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కదిలించింది. సామాజిక మాధ్యమాల్లోని ఒక వీడియోలో విద్యార్థులు పడుతున్న వేదనను చూసి చలించిపోయిన ఆయన, తక్షణమే స్పందించి గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, కొండాపురం మండల పరిధిలోని గజ్జలవారిపల్లి గ్రామ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఆ దారి బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో, వారు తమ కష్టాలను వివరిస్తూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఈ వీడియో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. విద్యార్థుల ఆవేదనను చూసిన ఆయన వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలను వెంటనే రూపొందించి, పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 86 లక్షలతో అంచనాలు సిద్ధం చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గజ్జలవారిపల్లి విద్యార్థులకే కాకుండా, పొలాలకు వెళ్లే రైతులకు కూడా ఏళ్లనాటి కష్టాలు తీరనున్నాయి. ఇదిలా ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటికే 'పల్లెపండగ 1.0, 2.0', సాస్కి నిధులతో కలిపి సుమారు రూ. 55 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుల కింద మొత్తం 641 రోడ్ల నిర్మాణం జరుగుతోంది. వీటికి అదనంగా, తాజాగా విద్యార్థుల అభ్యర్థన మేరకు గజ్జలవారిపల్లి రోడ్డును ప్రత్యేకంగా మంజూరు చేయడం గమనార్హం.

## ఈ నెల 8 నుంచి 18 వరకు శ్రీశైలంలో

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు సీఎం చంద్రబాబుకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికతో పాటు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆయనకు ఆశీర్వచనం అందించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా హాజరుకావాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సీఎం చంద్రబాబును ఆహ్వానించారు.

# 60 సీట్లున్న బస్సులో 100 మంది ఎక్కితే గొడవలు కావా

ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేయడం సరికాదని అన్నారు. బియ్యం తక్కువ ఉన్నా తినేవాళ్లు ఎక్కువగా ఉన్న చందంగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ తమ ప్రభుత్వం క్రమంగా అన్ని హామీలను నెరవేరుస్తోందని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఒక్కో వార్డుకు రూ.8 కోట్లు మంజూరు చేయిస్తానని జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే రూ.300 కోట్లు తీసుకువస్తానని అన్నారు. 2013లో 5,500 మందికి ఇంటి స్థలాలు ఇచ్చానని గుర్తు చేశారు. గత పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటి స్థలాలు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తన భార్య ఎమ్మెల్యేగా పోటీ చేస్తుందని ప్రకటించారు. తాను కాంగ్రెస్ పార్టీ కోసం తెలంగాణ మొత్తం తిరుగుతానని అన్నారు.

# సుమారు 3 వేల టన్నుల చెత్త పోగైనట్లు అధికారుల అంచనా

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర వైభవంగా ముగిసింది. అయితే, కోట్లాదిగా తరలివచ్చిన భక్తులు వెనుదిరిగిన అనంతరం మేడారం పరిసరాలు టన్నుల కొద్దీ చెత్తతో నిండిపోయాయి. ఈ వ్యర్థాలను తొలగించడం ఇప్పుడు అధికార యంత్రాంగానికి, పారిశుధ్య సిబ్బందికి పెను సవాల్‌గా మారింది. మేడారంతో పాటు కన్నెపల్లి, నార్లాపూర్, కొంగల గట్టు వంటి ప్రాంతాల్లో దాదాపు 3 వేల టన్నుల చెత్త పేరుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా జంతు, కోళ్ల వ్యర్థాలు కుళ్లిపోవడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఈ నేపథ్యంలో సుమారు 6 వేల మంది పారిశుధ్య కార్మికులు యుద్ధప్రాతిపదికన శుభ్రతా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. అయితే, ఈ పనుల్లో పాల్గొంటున్న కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "రోడ్లు, ప్లాస్టిక్ క్లీనింగ్ అని చెప్పి ఇక్కడికి తీసుకొచ్చారు. కానీ ఇక్కడ జంతువుల తోళ్లు, తలకాయలు, కోళ్ల వ్యర్థాలు గుట్టలుగా పడి ఉన్నాయి. వాటిని చూస్తుంటేనే వాంతులు వస్తున్నాయి. ఇంత గలీజు పని మేమెప్పుడూ చేయలేదు" అని కొందరు కార్మికులు వాపోయారు. అమ్మవార్ల దయతోనే ఈ పని చేస్తున్నాం అని వారు కన్నీటిపర్యంతమయ్యారు. జాతరలో పోగైన వ్యర్థాల్లో దాదాపు 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాల వంటివి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. సుమారు 100 టన్నుల ఖాళీ బాటిళ్లలో చాలా వరకు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. మిగిలిన 52 శాతం బియ్యం, బెల్లం వంటివి భూమిలో కలిసిపోయేవిగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ వ్యర్థాలను వేరు చేసి, మేడారం ప్రాంగణాన్ని శుభ్రపరిచే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు: హరీశ్‌రావు

### భూముల ధరలు పెరిగాయి..

నిన్న ఓ బీజేపీ ఎంపీ గజ్వేల్‌కు వచ్చి కేసీఆర్ హయాంలో రూ.50వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని.. మిషన్ కాకతీయ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక గజ్వేల్‌లో భూముల ధరలు పెరిగాయని.. కానీ రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బంగారం ధర పెరిగి, భూముల ధరలు పడిపోయాయని ఎద్దేవా చేశారు. మొత్తం తెలంగాణను కేసీఆర్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారని.. రెండేళ్ల పాలనలో రేవంత్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.

### బీజేపీ ప్రభుత్వంలో పాల ధరలు, జీఎస్టీలు పెరిగాయి..

కేసీఆర్ హయాంలో కట్టిన బిల్డింగ్‌లకు రేవంత్‌రెడ్డి ఇప్పుడు రిబ్బన్ కటింగ్‌లు చేస్తున్నారని, బీఆర్ఎస్ ఇచ్చిన పథకాలనే ప్రారంభించారని హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం పాల ధరలు, జీఎస్టీలు పెంచింది తప్ప.. చేసిందేమీలేదని విమర్శించారు. ఎన్నికలు వస్తే పైసలు బాగా పంచుతారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ప్రజా సమస్యలను తాను పరిష్కరించానని.. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఏమీ చేయలేదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరెన్ని పైసలిచ్చినా, కాళ్లు మొక్కినా సరే.. బీఆర్ఎస్ అభ్యర్థులకే ఓటువేయాలని ఈ సందర్భంగా హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం.. ఇది చారిత్రక ఘట్టం

మొదటి పేజి తరువాయి

ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక ప్రగతిని నిర్దేశించే 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు తన దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు, "1995లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు బిల్ గేట్స్ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించారు. అప్పుడు దాని ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపించా. మాజీ ప్రధాని వాజ్‌పేయి గారు టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, నేను హైటెక్ సిటీని ప్రారంభించడం దేశ ఐటీ రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచాయి. ఆనాడు వాజ్‌పేయి గారు హైటెక్ సిటీని ప్రారంభిస్తే, నేడు క్వాంటమ్ వ్యాలీకి ఇక్కడ పునాది పడింది. ఇది దేశానికే మరో గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ చరిత్రలో మనమందరం భాగస్వాములం" అని ఉద్వేగంగా ప్రసంగించారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్వాంటమ్ వ్యాలీ రూపుదిద్దుకోనుంది. ఇది కేవలం ఒక భవనం కాదు, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా మారనుంది. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, "భారతదేశంలోనే తొలి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావాలి. ఒకటి రెండు నెలల్లో ఒప్పందాలు పూర్తిచేసి, ఈ ఏడాది చివరికల్లా తొలి క్వాంటమ్ కంప్యూటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాలి. ఏప్రిల్ 14 నాటికి మరో రెండు క్వాంటమ్ సెంటర్లను కూడా ప్రారంభిస్తాం" అని లక్ష్యాలను నిర్దేశించారు. 2030 నాటికి రాష్ట్రంలో 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులను తయారు చేయాలనే బృహత్ ప్రణాళికను ఆయన వివరించారు. అమరావతిని ప్రపంచ పటంలో నిలపాలన్న తన సంకల్పానికి బలం చేకూరుస్తూ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఈ నెల 16న అమరావతికి రానున్నట్లు చంద్రబాబు ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు రేపింది. దేశంలోని ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది తెలుగువారేనని గుర్తు చేస్తూ, వారి ప్రతిభను రాష్ట్ర భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేశ్, ఐఐటీ, టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థల ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన, ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక హబ్‌గా మార్చే ప్రయాణంలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

# రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణ- 1980లోనే ఓటరు జాబితాలోకి నా పేరు చేరలేదు

మొదటి పేజి తరువాయి

ఈసందర్భంగా సోనియాగాంధీ తరపున అడ్వకేట్లు తరణ్నుమ్ చీమా, కన్నికా సింగ్, ఆకాశ్ సింగ్‌లు కోర్టుకు అఫిడవిట్‌ను సమర్పించారు. సోనియా భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్ల ముందే (1980లోనే), ఓటర్ల జాబితాలో ఆమె పేరును చేర్చారనే ఆరోపణ కేవలం రాజకీయ దురుద్దేశంతో చేసిందేనని వారు స్పష్టం చేశారు. అదొక నిరాధారమైన, పనికిమాలిన, చట్టాన్ని దుర్వినియోగం చేసే అభియోగమని సోనియా తరఫు న్యాయవాదులు దిల్లీ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నేకు తెలిపారు. వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరి 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. 1968లో రాజీవ్ గాంధీతో సోనియాగాంధీకి పెళ్లి జరిగింది. 1983 ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం లభించింది.

### పౌరసత్వంపై కోర్టుల విచారణ రాజ్యాంగ విరుద్ధం

"వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను గతంలో దిల్లీ మెజిస్ట్రీరియల్ కోర్టు తప్పుపట్టింది. పౌరసత్వంతో ముడిపడిన వ్యవహారాలన్నీ కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తాయని ఆ కోర్టు వ్యాఖ్యానించింది. ఓటరు జాబితాకు సంబంధించిన అంశంపై ఎన్నికల సంఘానికే ప్రత్యేక హక్కు ఉంటుంది. దీనిపై ఐపీసీ/బీఎన్ఎస్‌లోని సెక్షన్ల ముసుగులో వికాస్ త్రిపాఠి లాంటి వ్యక్తులు దాఖలు చేసే ప్రైవేటు పిటిషన్లను క్రిమినల్ కోర్టులు పర్యవేక్షించడం సరికాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 329లో ఉన్న అధికారాల వికేంద్రీకరణ సూత్రానికి ఇది పూర్తి విరుద్ధం. ఎన్నికల ప్రక్రియలోకి న్యాయస్థానాల జోక్యాన్ని ఆర్టికల్ 329 నిలువరిస్తుంది" అని సోనియాగాంధీ తరఫు న్యాయవాదులు దిల్లీ సెషన్స్ కోర్టులో వాదన వినిపించారు.

### పాతికేళ్ల కిందటి ఆరోపణనే వికాస్ రీసైకిల్ చేశారు"

"ఎప్పుడో 25 ఏళ్ల క్రితం సోనియాగాంధీపై చేసిన పాత ఆరోపణ ఇది. రాజకీయ దురుద్దేశంతో దాన్నే ఇప్పుడు మళ్లీ రీసైకిల్ చేసి, వికాస్ త్రిపాఠి ఈ పిటిషన్ వేశారు. ఆరోపణను బలపర్చే ఆధారాలను కోర్టుకు వికాస్ త్రిపాఠి అందించలేకపోయారు. సోనియాగాంధీ దరఖాస్తు చేయడం వల్లే 1980లో ఆమె పేరును ఓటరు జాబితాలో చేర్చారనే ఆరోపణను వికాస్ చేశారు. కానీ 1980లో ఏ తేదీన ఓటు కోసం సోనియాగాంధీ అప్లై చేశారు ? ఆ దరఖాస్తులో ఉన్న సమాచారం ఏమిటి ? అనే వివరాలను వికాస్ చెప్పలేకపోతున్నారు. ఆ ఆధారాలతో కూడిన డాక్యుమెంట్లను వికాస్ ఇప్పటిదాకా తన ఫిర్యాదుకు జతపర్చలేదు. కనీసం ఆ ఆధారాలను పొందే ప్రయత్నం చేస్తున్నాను అని కూడా వికాస్ చెప్పడం లేదు. ఫామ్ 6తో అప్లై చేసి, 1980లో సోనియాగాంధీ ఓటుహక్కును పొందారు అనేలా తప్పుదోవ పట్టించే వాదనను వికాస్ వినిపిస్తున్నారు. దీంతో ఊహాత్మకంగా, రాజకీయ దురుద్దేశంతో, ఆధారాలు లేకుండానే ఈ ఆరోపణను వికాస్ చేశారని తేటతెల్లం అవుతోంది" అని సోనియాగాంధీ తరఫు న్యాయవాదులు దిల్లీ సెషన్స్ కోర్టుకు తెలిపారు.

### 40 ఏళ్ల కిందటి ఆధారాలు తేవడం అసాధ్యం

"సోనియాగాంధీకి భారత పౌరసత్వం వచ్చి దాదాపు 40 ఏళ్లు గడిచిపోయాయి. ఇంత పెద్ద గ్యాప్ తర్వాత, 40 ఏళ్ల కిందటి ఓట్ల రికార్డును సేకరించి, ఆధారాలను సమర్పించడం అనేది ఎవరికీ సాధ్యమయ్యే విషయం కాదు. అందుకే ఇది చెల్లుబాటు కాని అభియోగం. దీన్ని కోర్టు ఉపేక్షించకూడదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 అనేది జీవిత భద్రత, వ్యక్తిగత స్వేచ్ఛ గురించి చెబుతుంది. ఈ తరహా పిటిషన్లు ఆర్టికల్ 21 స్ఫూర్తికి భంగం కలిగిస్తాయి. కాబట్టి దీన్ని కోర్టు తిరస్కరించాలి" అని న్యాయస్థానాన్ని సోనియాగాంధీ తరఫు న్యాయవాదులు కోరారు.

# బస్తర్ లో భయం పోయింది- ప్రభుత్వ చర్యల వల్ల మావోయిస్టులు లొంగిపోతున్నారు

మొదటి పేజి తరువాయి

మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాత్మక చర్యల వల్ల భయం, అనుమానాల వాతావరణం ముగిసింది. మావోయిస్టులతో సంబంధం ఉన్న చాలా మంది ఇప్పుడు హింసను విడిచిపెడుతున్నారు. నేడు, బస్తర్‌లో అభివృద్ధి జరుగుతోంది. సంవత్సరాలుగా మూసివేసిన పాఠశాలలు తిరిగి తెరుస్తున్నారు. దీంతో పిల్లలు చదువుకుంటున్నారు. అలాగే రోడ్లు నిర్మిస్తున్నారు. ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. హింసను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చిన వారిని నేను స్వాగతిస్తున్నా" అని ద్రౌపదీ ముర్ము తెలిపారు.

### వారు రాజ్యాంగంపై విశ్వాసం ఉంచాలి : ముర్ము

గతంలో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిజాన్ని స్వీకరించిన వారు ఇప్పుడు ఆయుధాలను వదులుకుని జనజీవన స్రవంతిలోకి తిరిగి వస్తున్నారని ద్రౌపద ముర్ము తెలిపారు. వారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తోందని అన్నారు. అలాగే లొంగిపోయిన నక్సలైట్లకు వివిధ రకాల శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. ఇలా తిరిగి వచ్చినవారు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంచాలని అన్నారు. శాంతి మార్గం నుంచి దారి మళ్లించాలనుకునే వారి మాటల విని మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఒడిశాలోని చిన్న గ్రామం నుంచి వచ్చిన ఒక కుమార్తె ఈ రోజు రాష్ట్రపతిగా మాట్లాడుతుండటం భారత ప్రజాస్వామ్య బలాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. వారికి అంతకంటే ఎక్కువ ధైర్యం, శక్తి ఉందని అన్నారు. ప్రభుత్వం వారికోసం అంకితభావంతో పని చేస్తోందని తెలిపారు. 'సమాజంలోని పేద, అణగారిన, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. వెనుకబడిన వారిని ముందుకు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం. వీరి అభ్యున్నతి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. ఛత్తీస్‌గఢ్ వెనుకబడిన రాష్ట్రం కాదు. ఇది గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగిన ప్రాంతం. గిరిజన సంస్కృతి అమూల్యమైనది, ప్రాచీనమైనదే అయినా శాశ్వతమైనది. సమానత్వం, సమ్మిళితత్వం అంటే ఏమిటో తెలుసుకోవాలంటే బస్తర్ పండుమ్ చూడాలి' అని ముర్ము అన్నారు.

### అన్నింటికి విద్య పునాది : రాష్ట్రపతి

వ్యక్తిగత, సామాజిక శ్రేయస్సుకు విద్య పునాదని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. గిరిజన ప్రాంతాల పిల్లలు మంచి విద్యను పొందేందుకు ఏకలవ్య వంటి పాఠశాలలు ప్రారంభించినట్లు చెప్పారు. బస్తర్‌కు చెందిన గాడ్‌బోలే, ఇతరులు పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారని, నిస్వార్థ సేవ అందించే వారు సమాజాన్ని ముందుకు నడిపిస్తారని గుర్తు చేశారు. బస్తర్‌లో అపారమైన సహజ వనరులు ఉన్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఇది భారతమాత గర్వాన్ని పెంచుతుందని అన్నారు.

### 12 విభాగాల్లో పోటీలు

ఈ కార్యక్రమంలో ఛత్తీస్ గఢ్ గవర్నర్ శ్రీ రమేన్ దేకా, సీఎం విష్ణుదేవ్ సాయ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ఏడాది బస్తర్ పండుమ్ లో భాగంగా 12 విభాగాలలో పోటీలను నిర్వహిస్తున్నారు. అందులో పాల్గొనేందుకు 54,000 మందికి పైగా నమోదు చేసుకున్నారు.

# రామగుండం కార్పొరేషన్‌లో కారు ప్రచార గర్జన...

మొదటి పేజి తరువాయి

ఏమాత్రం తీసిపోని విధంగా కొప్పుల ఈశ్వర్ నిర్వహిస్తున్న ప్రచారం రామగుండం ప్రజలను ఆకట్టుకుంటోంది. కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్లలో ఆయన పర్యటనలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రజలతో నేరుగా మమేకమవుతూ,తెలంగాణ ఉద్యమ కాలం నుంచి నేటి వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని స్పష్టంగా వివరించారు. బాకీ కార్డుల పేరుతో ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసాన్ని చూపిస్తూ, ఒక్కో హామీ ఎలా అమలు కాకుండా పోయిందో వివరించడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ ప్రచారంతో అధికార పార్టీకి ఇబ్బందులు తలెత్తుతున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే కొన్ని డివిజన్లలో అధికార పార్టీ నేతలకు చేదు అనుభవాలు ఎదురవుతున్నాయని, సొంత పార్టీ నేతలే తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వకుండా ఇతర పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. మున్సిపల్ ఎన్నికల వేళ రామగుండం నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిణామాలు అధికార పార్టీకి సవాల్‌గా మారుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.నాడు మేడారం నియోజకవర్గంగా ఉన్నప్పటి నుంచి నేడు రామగుండంగా మారిన ఈ ప్రాంతంలో కొప్పుల ఈశ్వర్ ఒక ఎమ్మెల్యేగా, మంత్రిగా మాత్రమే కాకుండా సింగరేణి కార్మికుడిగా ప్రజలకు సుపరిచితుడని ప్రచారంలో పదేపదే గుర్తు చేశారు. కార్మికుల సమస్యలు, పట్టణ ప్రజల అవసరాలు తనకు పూర్తిగా తెలుసని, వాటికి పరిష్కారం చూపగలిగేది బీఆర్ఎస్ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు.కొప్పుల ఈశ్వర్‌తో పాటు రామగుండం మాజీ ఎమ్మెల్యే, ఈ ప్రాంత సింగరేణి కార్మికుని కుమారుడు, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ కూడా ప్రచారంలో పాల్గొన్నారు. తాను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేస్తూ, రామగుండం కార్పొరేషన్‌లో మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.ఏది ఏమైనా రామగుండం కార్పొరేషన్‌లో అభివృద్ధి కంటే కూల్చివేతలే ముఖ్యమన్న ప్రచారం చేసే వారు నెగ్గుతారా, లేక పదేళ్ల పాటు అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజలకు విముక్తి కలిగించిన బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారా అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఈనెల 11 వరకు ఫలితాల కోసం వేచిచూడాల్సిందేనని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

మాజీ మంత్రి విస్తృత ప్రచారంతో గెలుపు దిశలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు...

బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండం నియోజక వర్గంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆయన, గెలుపే లక్ష్యంగా నియోజకవర్గం మొత్తం నిరంతరంగా పర్యటిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. ప్రతి డివిజన్‌లో జరుగుతున్న ఎన్నికల ప్రచారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, కార్పొరేటర్ అభ్యర్థులకు కీలక సూచనలు, మార్గనిర్దేశం అందిస్తున్నారు.రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించాలనే సంకల్పంతో కొప్పుల ఈశ్వర్ క్షేత్రస్థాయిలో పట్టు సాధించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పార్టీ బలమైన ప్రాంతాలతో పాటు పోటీ తీవ్రంగా ఉన్న డివిజన్లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రచార వ్యూహాలను సవరిస్తున్నారు. ఇంటింటి ప్రచారం, కార్యకర్తల సమావేశాలు, నాయకులతో సమీక్షలు నిర్వహిస్తూ ఎన్నికల వాతావరణాన్ని బీఆర్ఎస్‌కు అనుకూలంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు.ముఖ్యంగా మేయర్ సీటు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్న కొప్పుల ఈశ్వర్, అభ్యర్థులు ప్రజల మధ్య ఉండాలని, పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను స్పష్టంగా వివరించాలని సూచిస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామగుండం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ ఓటర్లను ఆకట్టుకునేలా ప్రచారం సాగించాలని ఆయన దిశానిర్దేశం చేస్తున్నారు.మాజీ మంత్రిగా, అనుభవజ్ఞుడైన నాయకుడిగా కొప్పుల ఈశ్వర్ చూపుతున్న చొరవతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. అభ్యర్థుల సమన్వయం,కార్యకర్తల కృషి, నాయకత్వ మార్గనిర్దేశం కలిసి బీఆర్ఎస్‌కు విజయాన్ని అందించనున్నాయనే విశ్వాసం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఎలాగైనా రామగుండం నగర పాలక సంస్థపై బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో కొప్పుల ఈశ్వర్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించేలా కనిపిస్తున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

# మోదీని చూసి ఓటేస్తే గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే ఆయన్ను అడగలేం కదా

మొదటి పేజి తరువాయి

"తెలంగాణ ఉద్యమనాయకుడని చెప్పుకునే కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ మనోడు కాదు. పరాయి వాడు. పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారు. రోజమ్మ చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తాం. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్లను సస్యశ్యామలం చేస్తాం."- రేవంత్ రెడ్డి, సీఎం

మోదీని చూసి ఓటేస్తే? : అప్పులున్నా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నామని, రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నించలేదని, ప్రధాని మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని, పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలని ఎద్దేవా చేశారు. మోదీని చూసి ఓటేస్తే, గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేము కదా అని ప్రశ్నించారు. ఆ 2 పార్టీల మధ్య చీకటి ఒప్పందం : బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారని, కాంగ్రెస్‌తో పోరాడటం మా వల్ల కాదని, బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయిందని, కాంగ్రెస్‌ను ఓడించేందుకు



బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్ నేతలు అడగకుండానే ఓటేసేవారని అన్నారు. సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు. కృష్ణానదిలో తేలేవాళ్లు : కేసీఆర్ దళితులను మోసం చేస్తే దళితుడైన గడ్డం ప్రసాద్ ప్రస్తుతం స్పీకర్‌గా ఉన్నారని, దళిత వ్యక్తిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని సీఎం తెలిపారు. తాండూర్‌కు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఇస్తామని, పరిగి, వికారాబాద్ మున్సిపాల్టీలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. మూసీ సమీపంలోని ఇళ్లలో బీజేపీ నేతలు ఒకరోజు నిద్రపోయారని, వరదలు వచ్చినప్పుడు మూసీ సమీపంలోని ఇళ్లకు వెళ్లాలని బీజేపీ నేతలను కోరానని, వరదలు వచ్చినప్పుడు బీజేపీ నేతలు వెళ్లి ఉంటే మూసీలో కొట్టుకుపోయి కృష్ణానదిలో తేలేవాళ్లని అన్నారు. 70 వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్యను తొలగించామని పేర్కొన్నారు. ఎవరెవరు అడ్డొస్తారో చూద్దాం : కేసీఆర్, అతని బంధువులందరికీ పదవులు ఉండాలి కాని నిరుద్యోగ పిల్లలకు ఉద్యోగాలు వద్దా అని ప్రశ్నించారు. రాసిపెట్టుకో కేసీఆర్, కిషన్‌రావు ఇంకోసారి కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని, ఇప్పటి నుంచి 8 ఏళ్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ హయాంలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఏం కుట్రలు చేస్తారో చేయండని, ఎవరెవరు అడ్డొస్తారో చూద్దామని అన్నారు.

# సంపాదకీయం

## మత జాతీయవాదం భారత్‌కు మేలు చేసేనా?

'పాకిస్థాన్ తన ముస్లిమేతర పౌరులను ఎంతగా దురవస్థలకు గురి చేసినా మనం మన మైనారిటీ మతస్థులపట్ల నాగరిక రీతిలో వ్యవహరించాలి. మన అల్పసంఖ్యాక వర్గాలకు పూర్తి భద్రత కల్పించి, ఒక ప్రజాస్వామిక రాజ్యంలో పౌరులకు ఉండే హక్కులు అన్నిటినీ మన ముస్లిం మైనారిటీలకు ఇవ్వాలి' 1947 అక్టోబర్ 15న ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించిన మాటలవి. లౌకికవాదం, మైనారిటీలకు సమానహక్కుల విషయంలో నెహ్రూ నిబద్ధతకు కాంగ్రెస్ పార్టీలోనే సంపూర్ణ ఆమోదం లేదు. స్వతంత్ర భారతదేశ తొలి సంవత్సరాలలోనూ, ఆ తరువాత తన జీవిత పర్యంతం కాంగ్రెస్‌లోనూ, విశాల భారతీయ సమాజంలోనూ మితవాద హిందూ శక్తుల ప్రభావాన్ని సమర్థంగా ప్రతిఘటించేందుకు ప్రధాని నెహ్రూ నిరంతరం కృషి చేశారు. ఆయన మరణానంతర దశాబ్దాలలో మాత్రమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, భారతీయ జనసంఘ్, ఈ పార్టీ ప్రస్తుత అవతారమైన భారతీయ జనతా పార్టీ తమ ప్రభావ ప్రాబల్యాలను పెంచుకున్నాయి. దేశ విభజన అనంతరం భారత్ లౌకికవాద రాజ్యాంగాన్ని రూపొందించుకుని బహుళత్వ, సమ్మిళిత భారతదేశ నిర్మాణాన్ని లక్ష్యంగా ఔదలదాల్చింది. దేశ పాలనా వ్యవహారాలు మత ప్రమేయం లేకుండా జరిగేందుకు తొలి ప్రధాని నెహ్రూ సుస్థిర పునాదులు వేశారు. అయితే మతాన్ని రాజ్య వ్యవహారాలతో మిళితం చేసిన మార్గాన్ని అనుసరించిన పాకిస్థాన్‌కు భారత్ ఇప్పుడు ఆ విషయంలో చేరువవుతోంది! ఈ మెజారిటీవాద ధోరణి ప్రస్తుత పాలకపక్షం వ్యవహారాలలో స్పష్టంగా కనిపిస్తోంది. గత మూడు సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరపున లోక్‌సభకు ఎన్నికైన 800 మందికి పైగా ప్రజా ప్రతినిధులలో ముస్లిం మతస్థులు ఒక్కరూ లేరు! నరేంద్ర మోదీ, అమిత్ షాల నాయకత్వంలో బీజేపీ హిందూ ఓటు బ్యాంకును సృష్టించుకోవడంలో చాలావరకు సఫలమయింది. హిందూ ఓటర్ల మద్దతు ఆధారంగా తరచూ ఎన్నికలలో విజయాలు సాధిస్తోంది. హిందువులకే ప్రథమ ప్రాధాన్యమిచ్చే రాజకీయాల అజెండా కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ పదే పదే అధికారాన్ని కైవసం చేసుకునేందుకు తోడ్పడుతుండడంతో సంఘ్ పరివార్ భారతీయ సమాజంలో తన ప్రభావ ప్రాబల్యాలనూ ఇతోధికంగా పెంపొందించుకుంటోంది. ఈ క్రమంలో భారతీయ ముస్లింలను (అప్పుడప్పుడూ భారతీయ క్రైస్తవులను కూడా) పలు విధాలా వేధింపులకు గురిచేస్తోంది. ఆ మైనారిటీ మతస్థుల పట్ల విద్వేషాన్ని ప్రోత్సహిస్తోంది. ముస్లింలు ఒకప్పుడు కేంద్ర కేబినెట్‌లో ప్రధాన మంత్రిత్వశాఖలకు సారథ్యం వహించారు. దౌత్య శ్రేణులకు, గూఢచార వర్గాలకు నాయకత్వం వహించారు. భారత ప్రధాన న్యాయమూర్తులుగా దేశ న్యాయపాలనను నిర్దేశించారు. భారత వాయుసేనకు అధినేతలుగా ఉన్నారు. ఇటీవలి కాలంలో అంటే 2014కు పూర్వం నరేంద్ర మోదీ స్వరాష్ట్రమైన గుజరాత్‌లో రెండు నగరాలు పార్లమెంటులో తమ ప్రతినిధులుగా ముస్లింలను ఎన్నుకున్నాయి. మరి ఇప్పుడో? మన ప్రజా జీవితంలో ప్రముఖ స్థానాలలో ఉన్నవారిలో ఒక్క ముస్లిం కూడా లేడు. కాయ కష్టంతో బతికే ముస్లింలను నిత్యం అనేక విధాలుగా అవమానిస్తున్నారు. ముస్లింల భారతీయ పౌరసత్వాన్ని ప్రశ్నిస్తున్నారు వారి దేశభక్తిని శంకిస్తున్నారు. వారిని లక్ష్యంగా చేసుకుని హింసాకాండకు పాల్పడుతున్నారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని మూకదాడులు చేస్తున్నారు. న్యాయవిరుద్ధంగా ముస్లింల గృహాలను కూల్చివేస్తున్నారు. లౌకికవాద, బహుళత్వ, సమ్మిళిత ప్రజాస్వామ్యమే భారత్ భావన హృదయం. అయితే పాకిస్థాన్‌కు పునాది అయిన మత జాతీయవాదం ప్రాతిపదికను ప్రాథమికంగా ప్రతిబింబించే ఆధిపత్యవాద రాజ్యంగా భారత్‌ను రూపొందించేందుకు బీజేపీ శ్రేణులు ప్రయత్నిస్తున్నాయి. జాతి జీవనంలోని వివిధ రంగాలలో ఇది ప్రతీకాత్మకంగాను, ఆచరణాత్మకంగాను కనిపిస్తోంది. పాలకపక్షం మాటలు, చేతలు ఆ లక్ష్య పరిపూర్తిని మరింత త్వరితం చేసేవిగా ఉన్నాయి. హిందూ మెజారిటీవాదం మే 2014 నుంచే ప్రారంభం కాలేదు. దానికి సుదీర్ఘ చరిత్ర ఉన్నది. 19వ శతాబ్దిలో హిందూ మిషనరీ సొసైటీల కార్యకలాపాలు, 20వ శతాబ్దిలో హిందూ మహాసభ రాజకీయాలు, 1925లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆవిర్భావం ఆ చరిత్రలో భాగాలే. రాజ్య వ్యవహారాలలో మత ప్రమేయం లేకుండా ఉండేందుకు నెహ్రూ నిరంతరం అప్రమత్తంగా ఉండేవారు. అయితే ఆయన మనవడు రాజీవ్‌గాంధీ షా బానో కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ఉత్పన్నమైన సంక్లిష్ట రాజకీయ పరిస్థితులలో అనుసరించిన విధానాలు హిందూత్వ శక్తుల ప్రభావశీలత పెరుగుదలకు ఆలంబన అయ్యాయి. పాలనా వ్యవహారాలను మత ప్రాతిపదికన నడపడంతో ముస్లిం మత తీవ్రవాదుల కంటే హిందూ మత తీవ్రవాదులు ఎక్కువగా లబ్ధి పొందారు. రాజీవ్ ప్రభుత్వం అయోధ్యలోని వివాదాస్పద బాబ్రీ మసీదు తాళాలు తెరవడంతో ఆ మసీదును కూల్చివేసి దాని స్థానంలో రామాలయాన్ని నిర్మించేందుకు సంఘ్ పరివార్ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించింది. 1984 సార్వత్రిక ఎన్నికలలో కేవలం రెండే రెండు స్థానాలలో గెలిచిన బీజేపీ దశాబ్దంన్నర కాలంలో దేశంలో అగ్రగామి జాతీయ రాజకీయ పక్షంగా ఆవిర్భవించింది. బీజేపీ ప్రథమ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి పాలనా శైలిలో మెజారిటీవాద ప్రేరణలు ఉండేవి కావు. ఆయన పార్టీ అనేక సంకీర్ణ భాగస్వామ్య పక్షాలతో కలిసి పనిచేయవలసి ఉండడంతో ఆయన సంయమనంతో వ్యవహరించేవారు. సార్వత్రిక ఎన్నికలలో వరుసగా రెండుసార్లు మంచి మెజారిటీతో విజయం సాధించిన బీజేపీ రెండో ప్రధానమంత్రి, మూడోసారి సాధారణ మెజారిటీని సాధించుకోలేకపోయినప్పటికీ పాలనా వ్యవహారాలలో 'హిందువులకే ప్రథమ ప్రాధాన్యం అజెండా'ను అమలుపరుస్తున్నారు.

# పన్ను చెల్లింపుదారులకు భయం అనవసరం



పన్ను విధానాలను మరింత సరళం, సులభతరం చేయాలని కేంద్రం సంకల్పించింది. అందులో భాగంగా ఆదాయ పన్ను చట్టం-2025ను తెచ్చింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అది అమలులోకి రానుంది. కొత్త పన్ను విధానం ప్రత్యేకతలు, రీఫండ్‌లు, ట్యాక్సుల చెల్లింపు తీరుతెన్నులు, వాటిలో ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారం తదితరాలపై కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) అధ్యక్షుడు రవి అగ్రవాల్ 'ఈటీవీ భారత్' ప్రతినిధి సౌరభ్ శుక్లాతో మాట్లాడారు. ఆ వివరాలు... ఆదాయ పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా వేగంగా బాధ్యతలు నిర్వహించడానికి మీ విభాగం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది? పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరుగుతున్నమాట నిజమే. ప్రస్తుతం తొమ్మిది కోట్లమంది ఆదాయపన్ను రిటర్నులు దాఖలు చేస్తున్నారు. పన్ను చెల్లించాల్సిన మరో నాలుగు కోట్లమంది రిటర్నులు దాఖలు చేయడం లేదు. వారిలో చాలామంది తమ ఆదాయం నుంచి టీడీఎస్‌ను మినహాయించారు కాబట్టి ఇక రిటర్నులు అవసరంలేదని భావిస్తున్నారు. అది సరికాదని, రిటర్నులు దాఖలు చేయాలని వారికి ఈ-మెయిల్స్, సందేశాల ద్వారా తెలియజేస్తున్నాం. అందరూ సక్రమంగా పన్నులు చెల్లించేలా తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఈ విషయంలో కేసులు దాఖలు చేయాల్సిన అగత్యాన్ని నివారించదలిచాం. వివాదాలకు తావు లేకుండా చూస్తున్నాం. అన్ని రకాల పన్ను వసూళ్లు పెరుగుతున్నందు వల్ల ఆదాయ పన్ను వసూళ్లలోనూ వృద్ధి ఉంటుందని ఆశిస్తున్నాం.

చెల్లింపుదారులు ఇప్పటికీ పాత విధానాన్నే కోరుకుంటున్నారా లేక కొత్త పన్నుల వ్యవస్థకు మారుతున్నారా?

88శాతం మంది కొత్త విధానాన్ని ఎంచుకుంటున్నారు. దీన్ని మరింత ఆకర్షణీయం చేయడానికి ఈ ఏటి బడ్జెట్ పలు ఏర్పాట్లు చేసింది. పాత పన్ను విధానంలో కనీస ప్రత్యామ్నాయ పన్ను(ఎంఏటీ)ను ఒక లబ్ధిగా పరిగణించేవారు. వచ్చే ఏడాది నుంచి ఎంఏటీకి బదులు కనీస పన్ను అమలులోకి వస్తుంది. ఇది బుక్ ప్రాఫిట్‌పై ప్రస్తుత 15శాతంగా కాకుండా 14శాతంగా ఉంటుంది.

### కొత్త ఆదాయ పన్ను చట్టం వల్ల కలిగే ప్రయోజనాలేంటి?

కొత్త చట్టం పన్ను చెల్లింపు నిబంధనలను, విధానాలను సడలించింది. అందరికీ అర్థమయ్యే సులభమైన భాషను ఉపయోగిస్తోంది. ఏదైనా రిటర్నుపై ఆదాయ పన్ను శాఖ పునఃపరిశీలన జరిపినా చెల్లింపుదారుడు తన రిటర్నులో మార్పుచేర్పులు చేసి అదనపు పన్ను చెల్లించి సమస్యను పరిష్కరించుకోవచ్చు. కొత్త ఆదాయ పన్ను విధానం అందరూ సులువుగా పాటించడానికి అనువుగా ఉంటుంది. ఆదాయ పన్ను శాఖ నుంచి నోటీసులు వస్తే చాలామంది ఆందోళన పడతారు. కొత్త చట్టం దీనికి పరిష్కారం చూపుతుందా? పన్ను చెల్లింపుదారులు భయపడనక్కర్లేదు. అసెస్‌మెంట్ తరవాత కూడా అదనపు పన్ను చెల్లించి సమస్యను పరిష్కరించుకోవచ్చు. జరిమానా, నేరాభియోగం దాఖలు ఉండనే ఉండవు. వేతన జీవులకు, చిన్న మొత్తాల్లో పన్ను చెల్లించేవారికి టీడీఎస్, టీసీఎస్‌లను తగ్గించాం. విద్యావైద్యాల కోసం విదేశాలకు పంపే సొమ్ము మీద పరిమితులను సడలించాం. ఫలితంగా పన్ను చెల్లింపుదారుల చేతిలో ఎక్కువ డబ్బు మిగులుతుంది. నోటీసుల బెడద ఉండదు. చాలామంది పనుల ఒత్తిడి వల్ల తాము చెల్లించాల్సిన పన్ను గురించి సరిగ్గా లెక్కలు వేసుకోరు. అడ్వాన్స్ పన్ను చెల్లించకపోతే వడ్డీ లేదా జరిమానా రూపంలో పెద్ద మొత్తం చెల్లించాల్సి వస్తుంది. టీడీఎస్, టీసీఎస్ పద్ధతుల్లో స్వల్ప మొత్తాల్లో పన్నులను ముందునుంచే జమచేయడం జరుగుతుంది. దానివల్ల ఒక్కసారే పెద్ద మొత్తం నెత్తిన పడకుండా ఉంటుంది. ఒకవేళ ఎక్కువ పన్ను వసూలు చేస్తే, ఆదాయపన్ను శాఖ దాన్ని వాపసు (రీఫండ్) ఇస్తుంది. దీనివల్ల పన్ను చెల్లింపుదారులు సక్రమంగా పన్ను రిటర్నులు దాఖలు చేసి నోటీసుల బారి నుంచి తప్పించుకోగలుగుతారు. ఆన్‌లైన్‌లో పన్ను రిటర్ను దాఖలు చేసేటప్పుడు సిస్టమ్ బాగా నెమ్మదిస్తోంది. దీన్ని ఎలా పరిష్కరించబోతున్నారు గడువు సమీపిస్తుండగా మూకుమ్మడిగా రిటర్నులు దాఖలు చేయడమే సమస్యకు కారణం. ఇక నుంచి ఎక్కువ గడువు ఇస్తున్నాం. దీనివల్ల సర్వర్‌పై తక్కువ ఒత్తిడి పడుతుంది. రిటర్నులో తప్పులు సరిదిద్దుకోవడానికి గడువును డిసెంబరు 31 నుంచి మార్చి 31 వరకు పొడిగించాం. కొంతమందికి రీఫండ్‌లు త్వరగా వస్తాయి, మరికొందరికి చాలా ఆలస్యమవుతాయి. దీనికి కారణమేంటి చిన్న మొత్తాలను త్వరగా వాపసు ఇస్తున్నాం. కొత్త పన్ను విధానానికి మారినవారికి బోలెడు పత్రాలు దాఖలు చేయాల్సిన అవసరం లేదు. అధిక మొత్తాల్లో పన్ను చెల్లించేవారు చాలా సందర్భాల్లో తప్పుగా మినహాయింపులు, డిడక్షన్లు కోరుతుంటారని కృత్రిమ మేధ (ఏఐ), డేటా ఎనలిటిక్స్ ద్వారా కనుగొన్నాం. ఇలాంటి కేసుల్లో రీఫండ్‌లు ఆలస్యమవుతాయి. ఇలాంటి వాటిలో తప్పులు సరిదిద్దుకోవాల్సిందిగా కోరతాం. ఫలితంగా 50 లక్షల మంది తమ రిటర్నులను సవరించుకున్నారు. 25.5 లక్షల మంది పొరపాట్లను సరిదిద్దుకుని రిటర్నులు సమర్పించారు. గడిచిన రెండేళ్లలో సవరించిన రిటర్నుల సంఖ్య 1.1 కోట్లకు చేరింది. దీనివల్ల పన్నులో రూ.8,500 కోట్ల వ్యత్యాసం కనుగొన్నాం. ఈ ఏడాది జనవరి 31 వరకు రూ.1,750 కోట్ల విలువైన రీఫండ్ క్లెయిములను పరిష్కరించాం.

### వచ్చే ఏడాది నుంచి రీఫండ్‌లు వేగంగా వస్తాయా

అవును. పొరపాట్లు చేస్తే రీఫండ్‌లు ఆలస్యమవుతాయని పన్ను చెల్లింపుదారులు గ్రహించారు కాబట్టి ఇకపై వారు జాగ్రత్తగా ఉంటారు. అధునాతన సాంకేతికతలను ఉపయోగించి క్లెయిములను వేగంగా పరిష్కరిస్తున్నాం. కొత్త ఆదాయపన్ను చట్టంలో మారిన నిబంధనలకు అనుగుణంగా కొత్త ఫారాలు రూపొందిస్తున్నాం. సాఫ్ట్‌వేర్‌లో కూడా మార్పులు చేస్తున్నాం.

# సినిమా ఆలోచనను తయారు చేసిన మనిషి.. జగత్ మురారి




పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్ అనగానే అక్కడ శిక్షణ పొందిన నసీరుద్దీన్ షా, ఓం పూరి, షబానా అజ్మి, స్మితా పాటిల్ లాంటి అనేక మంది ప్రతిభావంతులయిన కళాకారులు గుర్తొస్తారు.. పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్ భారతీయ సినిమాను వ్యాపారం నుంచి ఆలోచనకు ప్రగతివాదం వైపు, కళాత్మకత వైపు మలుపు తిప్పిన సంస్థ. అది కేవలం సినిమా నిర్మాణాన్ని నేర్పిన చోటు కాదు.. అది సినిమాకు ఆలోచించడం నేర్పిన చోటు.. పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్ అనగానే అక్కడ శిక్షణ పొందిన నసీరుద్దీన్ షా, ఓం పూరి, షబానా అజ్మి, స్మితా పాటిల్ లాంటి అనేక మంది ప్రతిభావంతులయిన కళాకారులు గుర్తొస్తారు.. పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్ భారతీయ సినిమాను వ్యాపారం నుంచి ఆలోచనకు ప్రగతివాదం వైపు, కళాత్మకత వైపు మలుపు తిప్పిన సంస్థ. అది కేవలం సినిమా నిర్మాణాన్ని నేర్పిన చోటు కాదు.. అది సినిమాకు ఆలోచించడం నేర్పిన చోటు. ఇవ్వాల్టికీ భారతీయ సినిమాల్లో కనిపించే నిజాయితీ, మౌనం, సామాజిక స్పృహ అన్నిటి వెనక ఎక్కడో ఒకచోట పుణే క్యాంపస్ నీడ తప్పకుండా ఉండే ఉంటుంది.

ఈ సినిమా.. తల్లిదండ్రులకు హెచ్చరిక!

భారతీయ సినిమాకు ఒకప్పుడు రాజధాని బొంబాయి. కానీ సినిమాను చదవడం అనే కొత్త ఆలోచన మాత్రం బొంబాయిలో పుట్టలేదు. అది పుట్టింది నిశ్శబ్దంగా పుణె (పూనా)లో.. దృశ్య మాధ్యమం విషయంలో 1947 తర్వాత భారతదేశం ఎదుర్కొన్న ప్రధాన ప్రశ్న ఒక్కటే మన దేశానికి కావలసిన సినిమా ఏది? వట్టి వినోదం సరిపోదు, ప్రచారం సరిపోదు.. సినిమా ఒక సాంస్కృతిక భాష కావాలి. ఈ ఆలోచన నుంచే ప్రభుత్వ స్థాయిలో సినిమా విద్య అవసరం అనే చర్చ మొదలైంది. దానికి మరి పుణె ఎందుకు ఎంపికయింది అంటే దానికి కారణం ప్రభాత్ ఫిల్మ్ కంపెనీ.

ప్రత్యామ్నాయ సినిమా సంబరాల వేదిక..

ఈ ఇన్‌స్టిట్యూట్ ఆలోచనా ప్రయోగశాల..

193040 దశకాల్లో ప్రభాత్ స్టూడియోస్ భారతీయ సినిమాకు ఒక సృజనాత్మక కేంద్రం. కాలక్రమంలో ప్రభాత్ స్టూడియోస్ మూతపడినా, ఆ ఊరు మాత్రం సినిమా జ్ఞాపకంతో నిండిపోయింది. అదే ఊరు భారతీయ సినిమా విద్యకు వేదికగా మారింది. 1960లో భారత ప్రభుత్వం ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాను పుణెలో స్థాపించింది. ఆ తరువాత అది ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఖీ××)గా మారింది. అప్పటి ప్రభుత్వం దీనిని ప్రారంభిస్తూ సృజనాత్మక వేదిక అని స్పష్టంగా చెప్పింది. ఈ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో సినిమా ఎలా తీయాలో కాదు నేర్పలేదు.. ఇది ఒక ఆలోచనా ప్రయోగశాల. ఈ సంస్థకు ఆత్మ ఇచ్చిన వ్యక్తి జగత్ మురారి. ఆయన 1962లో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌ను కేవలం శిక్షణ కేంద్రంగా కాకుండా ఒక బౌద్ధిక వేదికగా మార్చాడు. సినిమా ఒక కళ మాత్రమే కాదు, ఒక సామాజిక బాధ్యత అన్నది ఆయన నమ్మకం. ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థులు ఇటాలియన్ నియో-రియలిజం, ఫ్రెంచ్ న్యూ వేవ్, సోవియట్ సినిమా ఇవన్నీ చదువుకున్నారు. కానీ అనుకరణ కోసం కాదు. ఆయన బోధనలో హీరో ఎవరు? అనే ప్రశ్న ఉండేది కాదు.. 'ఈ కథ ఎవరిది?' అనే ప్రశ్నే ఉండేది.

కళకు కులమతాలు ఉండవు..

ఈ క్యాంపస్ భావ ప్రపంచం..

సినిమా ఒక భాష అయితే ఫిలిం ఇన్‌స్టిట్యూట్ దానికి వ్యాకరణం నేర్పింది. సమాంతర కళాత్మక ప్రాంతీయ సినిమాలు ఆ వ్యాకరణంతో రాసిన మన కథలు. సంస్థలు నిలబడతాయి.. కాని కొన్ని పేర్లు తెర మీద కనిపించవు. కానీ ఆ తెర ఎలా ఊపిరి పీల్చుకోవాలో, ఏ దృశ్యం ఎంత మౌనంగా మాట్లాడాలో ఆ పేర్లే నేర్పిస్తాయి. జగత్ మురారి అలా కనిపించకుండా కనిపించిన మనిషి. భారతీయ సినిమా గురించి మాట్లాడేటప్పుడు మనం దర్శకులను గుర్తు పెట్టుకుంటాం, నటులను గుర్తు పెట్టుకుంటాం. కానీ సినిమా ఆలోచనగా మారిన క్షణం ఎవరి దగ్గర మొదలైంది అని అడిగితే జవాబు తరచూ మౌనంగానే ఉంటుంది. ఆ మౌనంలోనే జగత్ మురారి ఉన్నాడు. సినిమా ఒక కళ కాదు.. ఒక బాధ్యత అన్నట్టుగా జగత్ మురారి సినిమాను ప్రేమించాడు.. కెమెరా చేతిలో ఉన్నప్పుడు అది ఒక ఆయుధం కాదు, ఒక అద్దం కావాలని నమ్మాడు. నిజానికి పుణె ఇన్‌స్టిట్యూట్ ఒక క్యాంపస్ కాదు, ఒక భావప్రపంచం. ఆయన చేతుల్లో ఆ సంస్థ ఆలోచించే మనిషిగా ఎదిగింది. 'షాట్ ఎందుకు ఇక్కడ ముగిసింది?' 'ఈ మౌనం ఎందుకు ఇంత పొడవుగా ఉంది?' 'ఈ ముఖం మనకు ఏం చెప్పడం లేదు?' ఇవి అక్కడ వినిపించిన ప్రశ్నలు..

యూజీసీ కొత్త నిబంధనలు.. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనా?

### భారతీయ సినిమా చరిత్రకు పునాది..

1924లో జన్మించిన జగత్ మురారి సినిమా స్టార్ కావాలనే కలతో కాదు, ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలని సినిమా వైపు నడిచాడు. చిన్ననాటి నుంచే సమాజంలోని అనేక విషయాలు అతని దృష్టిని ఆకర్షించేవి. అదే తరువాత డాక్యుమెంటరీ చూపుగా మారింది. డాక్యుమెంటరీ అంటే వాస్తవాన్ని అలంకరించడం కాదు, వాస్తవానికి దగ్గరగా మనల్ని నిలబెట్టడం అనే నమ్మకం ఆయనది. అందుకే ఆయన సినిమాల్లో వాయిస్ ఓవర్ కంటే మౌనం ఎక్కువ. సంగీతం కంటే జీవిత శబ్దం ఎక్కువ. ఇన్‌స్టిట్యూట్‌లో ప్రొఫెసర్‌గా, ప్రిన్సిపాల్‌గా ఉన్నప్పటికీ తన సినిమాలకంటే ఇతరుల సినిమాల కోసం అంకితమైంది. మురారి గొప్పతనం వ్యక్తిగత ప్రతిభలో కాదు. వ్యవస్థ నిర్మాణంలో, ఫిలిం ఇన్‌స్టిట్యూట్ పాఠ్యక్రమంలో అన్నింటిలో ఆయన ముద్ర ఉంది. 2007లో జగత్ మురారి కన్నుమూశాడు.. కానీ ఆయన పేరు మీద విగ్రహాలు లేవు.. పండుగలు లేవు.. అయినా భారతీయ సినిమా తెరపై నిజాయితీగా కనిపించే ప్రతి అంశంలో అతని ఉనికి ఉంది. ఈయన సినిమా చేసినవాడు కాదు.. సినిమా ఆలోచనను తయారు చేసినవాడు. అందుకే భారతీయ సినిమా చరిత్రలో అతను ఒక అధ్యాయం కాదు. ఒక పునాది. ఆయన శిక్షణలో అదూర్ గోపాలక్రిష్ణన్, జయాబాధురి లాంటి అనేక మంది ప్రతిభావంతులు భారతీయ సినిమాకు లభించారు.

# ఈ సినిమా.. తల్లిదండ్రులకు హెచ్చరిక!

టాలీవుడ్‌లో భారీ సెట్టింగులు, పౌరాణిక గాథలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు గుణశేఖర్, సుమారు మూడేళ్ల విరామం తర్వాత పూర్తిగా రూటు మార్చారు.. భారీ హంగులకు దూరంగా, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతూ ఆయన తెరకెక్కించిన బలమైన సోషల్ డ్రామానే 'యుఫోరియా'. టాలీవుడ్‌లో భారీ సెట్టింగులు, పౌరాణిక గాథలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు గుణశేఖర్, సుమారు మూడేళ్ల విరామం తర్వాత పూర్తిగా రూటు మార్చారు.. భారీ హంగులకు దూరంగా, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతూ ఆయన తెరకెక్కించిన బలమైన సోషల్ డ్రామానే 'యుఫోరియా'.

సినిమా ఆలోచనను తయారు చేసిన మనిషి.. జగత్ మురారి

ఒకప్పుడు ఒక్కడు, ఖుషీ వంటి చిత్రాలతో స్టార్ హీరోయిన్‌గా వెలుగొంది, సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ సత్తా చాటుతున్న భూమిక చావ్లా ఇందులో ప్రధాన పాత్ర పోషించడం సినిమాపై ఆసక్తిని పెంచింది.

జెన్-జీ సంస్కృతిపై..

### ప్రత్యామ్నాయ సినిమా సంబరాల వేదిక..

ఒక నగరంలోని ఒక ప్రతిష్టాత్మక కాలేజీకి కరస్పాండెంట్ వింధ్య వేములపల్లి (భూమిక చావ్లా). విద్యావేత్తగా సమాజంలో ఆమెకు ఎంతో గౌరవం ఉంది. హఠాత్తుగా హైకోర్టు మెట్లు ఎక్కి, తనపై తనే కేసు నమోదు చేయమని ఆమె కోరడంతో కథ ఒక్కసారిగా మలుపు తిరుగుతుంది. అంతటి ఉన్నత స్థానంలో ఉన్న మహిళ, తాను నేరం చేశానని ఎందుకు ఒప్పుకుంది? అసలు ఆమె చేసిన నేరం ఏమిటి? మరోవైపు చైత్ర (సారా అర్జున్) అనే అమ్మాయి జీవితం ఈ కేసుతో ఎలా ముడిపడి ఉంది? నేటి 'జెన్-జీ' (+వళ్ల) సంస్కృతిలో యువత వెళ్తున్న దారి, వారిపై తల్లిదండ్రుల ప్రభావం ఎలా ఉందనేదే మిగిలిన కథ.

కళకు కులమతాలు ఉండవు..

వింధ్య పాత్రకు జీవం పోసిన భూమిక..

ఈ సినిమాకు ప్రధాన బలం భూమిక చావ్లా.. గ్లామర్ పాత్రల నుంచి నటనకు ఆస్కారం ఉన్న పాత్రల వైపు మళ్లిన ఆమె, ఇందులో వింధ్య పాత్రలో పరకాయ ప్రవేశం చేశారు.. ఒక బాధ్యతాయుతమైన విద్యావేత్తగా, అదే సమయంలో అంతర్మథనంతో రగిలిపోయే వ్యక్తిగా ఆమె ప్రదర్శించిన పరిణతి అద్భుతం. ముఖ్యంగా ఎమోషనల్ సన్నివేశాల్లో ఆమె అనుభవం తెరపై కనిపిస్తుంది. ఇక డెబ్యూ యాక్టర్ విఘ్నేష్ గవిరెడ్డి మొదటి సినిమానే అయినా, అస్థిరమైన మనస్తత్వం ఉన్న యువకుడిగా చాలా కాన్ఫిడెంట్‌గా నటించాడు. సారా అర్జున్ స్క్రీన్ టైమ్ తక్కువగా ఉన్నప్పటికీ, కథ మొత్తం ఆమె చుట్టూనే తిరుగుతుంది. కీలకమైన సన్నివేశాల్లో ఆమె తన ఉనికిని చాటుకుంది. గౌతమ్ వాసుదేవ్ మీనన్ తనదైన స్టైలిష్, సెటిల్డ్ పర్ఫార్మెన్స్‌తో మెప్పించారు..




యూజీసీ కొత్త నిబంధనలు.. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనా?

సినిమాటోగ్రఫీ, సంగీతం సూపర్బ్..

సాంకేతికంగా గుణశేఖర్ తన స్థాయిని, విలువలను కాపాడుకున్నారు.. ప్రవీణ్ కె. పోతన్ సినిమాటోగ్రఫీ సినిమాలోని సీరియస్ మూడ్‌ని పర్ఫెక్ట్‌గా క్యాప్చర్ చేసింది. కాలభైరవ అందించిన సంగీతం కథలోని గాఢతను పెంచింది. ముఖ్యంగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కొన్ని ఎమోషనల్ సీన్స్‌ని బాగా ఎలివేట్ చేసింది. ఎడిటింగ్ ఫస్ట్ హాఫ్‌లో బాగున్నప్పటికీ, సెకండ్ హాఫ్‌లో అక్కడక్కడా కత్తెర పడాల్సింది.. నిర్మాణ విలువలు రిచ్‌గా ఉన్నాయి.

సమాజానికి హెచ్చరిక ఈ చిత్రం..

'యుఫోరియా' కేవలం ఒక సినిమా మాత్రమే కాదు, ఇది సమాజానికి ఒక హెచ్చరిక. దర్శకుడు గుణశేఖర్ కేవలం నేరస్తులను వేలెత్తి చూపడం కాకుండా, ఆ నేరం జరగడానికి గల సామాజిక కారణాలను, తల్లిదండ్రుల పెంపకంలో లోపాలను స్పృశించిన తీరు అభినందనీయం.. ఫస్ట్ హాఫ్ కథనం చాలా వేగంగా సాగుతూ ప్రేక్షకుడిని సినిమాలో లీనం చేస్తుంది. ఆధునిక జీవనశైలిలో స్వేచ్ఛను ఎలా దుర్వినియోగం చేస్తున్నారో పదునైన సంభాషణలతో వివరించారు. ముగింపు సన్ని వేశాలు ఎమోషనల్ పవర్‌తో కూడి ఉండి, ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తాయి.

### పిల్లలదారిపై చక్కటి సామాజిక ప్రయత్నం..

అయితే, సెకండ్ ఆఫ్‌లో సినిమా కాస్తా సాగదీతగా అనిపిస్తుంది.. సామాజిక ఇతివృత్తం ఉన్న సీరియస్ సినిమాలో పాటలు కథా ప్రవాహానికి అడ్డు తగిలినట్లు అనిపిస్తాయి. భూమిక, విఘ్నేష్ పాత్రల మధ్య వచ్చే కొన్ని ఎమోషనల్ సీన్స్‌లో ఇంకాస్త డ్రామా పండించాల్సింది. మొత్తంగా చెప్పాలంటే.. 'యుఫోరియా' ఒక నిజాయితీతో కూడిన సామాజిక ప్రయత్నం. తమ పిల్లలు ఏ దారిలో వెళ్తున్నారు? వాళ్ల స్నేహాలు ఎలాంటివి? అని గమనిం చాల్సిన అవసరాన్ని ఈ చిత్రం తల్లిదండ్రులకు గుర్తు చేస్తుంది. రొటీన్ మాస్ మసాలా చిత్రాలకు భిన్నంగా, వాస్తవాలను తెలుసుకోవడానికి ప్రతి ఒక్కరూ చూడాల్సిన మంచి సోషల్ డ్రామా ఇది

# వివాహం చేసుకున్న వారికి రూ.10 లక్షల విరాళం.. కీలక ప్రకటన చేసిన ఆదానీ!



అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ గురువారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక భావోద్వేగ పోస్ట్‌ను పంచుకున్నారు. జీత్- దివా వివాహ జీవితాన్ని ఒక సంవత్సరం పూర్తి చేసుకుంటున్నారని ప్రకటించారు. ఈ ఆనందకరమైన సందర్భంగా వారిద్దరికీ తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ చిన్న కుమారుడు జీత్ అదానీ, అతని భార్య దివా షాతో కలిసి వికలాంగులైన మహిళలకు వారి మొదటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సహాయం చేయడానికి ప్రారంభించిన 'మంగళ్ సేవా' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భయం, అభద్రతతో వైవాహిక జీవితం ముందుకు సాగదని, ఈ ఆలోచనను దృష్టిలో ఉంచుకుని ఈ చొరవ ప్రారంభించినట్లు ఆయన అన్నారు. ఈ సంవత్సరం కొత్తగా వివాహం చేసుకున్న 500 మంది వికలాంగ మహిళలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జీత్ అదానీ చెప్పారు. కొత్తగా వివాహం చేసుకున్న వికలాంగులైన మహిళలను స్వావలంబన చేయడం, వారికి సురక్షితమైన భవిష్యత్తును అందించడం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. దీని కింద ప్రతి సంవత్సరం 500 మంది మహిళలకు ఈ సహాయం అందించనున్నారు. ఈ సందర్భంగా దివా షా అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

**500 మంది వికలాంగ మహిళలకు ఒక్కొక్కరికి**

**రూ.10 లక్షలు:**

"మంగళ సేవా" చొరవ కింద వివాహం చేసుకునే 500 మంది వికలాంగ మహిళలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లు అందించాలనే అదానీ ఫౌండేషన్ నిబద్ధతను జీత్ అదానీ పునరుద్ఘాటించారు. ఈ చొరవ మొదటి వార్షికోత్సవాన్ని పునరుద్ఘాటిస్తూ అదానీ విమానాశ్రయాల డైరెక్టర్ జీత్ అదానీ మాట్లాడుతూ, ఫౌండేషన్ కుటుంబాలతో మాట్లాడినప్పుడు వికలాంగ మహిళలు ఆనందంగా ఉండలేరని, ఆర్థిక, ఆరోగ్యం, దీర్ఘకాలిక భద్రత గురించి కూడా ఆందోళనలు ఉంటాయని గ్రహించామని అన్నారు. ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వచ్చే వడ్డీ ప్రతి సంవత్సరం లబ్ధిదారునికి మద్దతు ఇస్తుందని, 10 సంవత్సరాల తర్వాత మొత్తం మొత్తం ఆమెదే అవుతుందని జీత్ అదానీ అన్నారు. "ఈ ఎఫ్‌డి కేవలం డబ్బు కాదు.. ఇది హామీ. ఇది ఒక మహిళ తన జీవితాన్ని నమ్మకంగా ప్లాన్ చేసుకోవడానికి శక్తినిచ్చే భద్రతా కవచం. మంగళ్ సేవ కేవలం ఇవ్వడం గురించి కాదు, కలిసి నిలబడటం గురించి అని చాలా త్వరగా మేము గ్రహించాము." అని అన్నారు. కార్యక్రమం ప్రారంభంలో జీత్ అదానీ 21 మంది వికలాంగులైన వధువులను, వారి భర్తలను కలిశారు.

**ఒక్కొక్కరికి 10 లక్షలు: గౌతమ్ అదానీ**

అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ గురువారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక భావోద్వేగ పోస్ట్‌ను పంచుకున్నారు. జీత్- దివా వివాహ జీవితాన్ని ఒక సంవత్సరం పూర్తి చేసుకుంటున్నారని ప్రకటించారు. ఈ ఆనందకరమైన సందర్భంగా వారిద్దరికీ తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సరిగ్గా ఒక సంవత్సరం క్రితం ఈ రోజున జీత్ -- "మంగళ సేవ"ను నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారని, ప్రతి సంవత్సరం కొత్తగా వివాహం చేసుకున్న 500 మంది వికలాంగ సోదరీమణులకు ప్రతి సోదరికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారని అన్నారు. అలాగే ఈ చొరవ అదే అంకితభావం, నిబద్ధతతో కొనసాగుతుందని ఆయన అన్నారు.

# ఆ విషయంలో ఆలస్యమైతే రూ.75 వేల జరిమానా..? ఏప్రిల్ 1 నుంచి భారీ షాక్!

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లు 2026 ద్వారా పన్ను నిబంధనలను మరింత కఠినతరం చేయనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆడిట్ సంబంధిత విషయాలలో నిర్లక్ష్యం ఇప్పుడు ఖరీదైనదిగా మారవచ్చు. అందుకే ఆదాయ పన్ను చెల్లింపులుదారు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లు 2026 ద్వారా పన్ను నిబంధనలను మరింత కఠినతరం చేయనున్నట్లు సూచించింది. ముఖ్యంగా ఆడిట్ సంబంధిత విషయాలలో నిర్లక్ష్యం ఇప్పుడు ఖరీదైనదిగా మారనుంది. కొత్త ప్రతిపాదన ప్రకారం, ఆడిట్ నివేదికలు లేదా అకౌంటెంట్ నివేదికలను సకాలంలో సమర్పించడంలో విఫలమైతే భారీ జరిమానాలు విధించనున్నారు. ప్రభుత్వం విచక్షణా జరిమానా వ్యవస్థను స్థిర, "గ్రేడెడ్ ఫీజు" వ్యవస్థతో భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ కొత్త నియమాలు ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి వస్తాయి. 2026-27 పన్ను సంవత్సరం నుండి అమలులోకి వస్తాయి.




**ఆలస్యం చేస్తే 75,000 రూపాయల జరిమానా**

ఆర్థిక బిల్లులో ప్రతిపాదించిన సెక్షన్ 428, సెక్షన్ 63 ప్రకారం, ఆడిట్ సమ్మతికి ప్రాధాన్యత ఇచ్చింది. పన్ను చెల్లింపుదారులు తమ ఖాతాలను ఆడిట్ చేయడంలో లేదా ఆడిట్ నివేదికను సకాలంలో దాఖలు చేయడంలో విఫలమైతే, వారికి కనీసం 75,000 రూపాయలు జరిమానా విధించనున్నారు. ముఖ్యంగా కేవలం ఒక రోజు ఆలస్యం అయినా 75,000 రూపాయల రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఆలస్యం 30 రోజుల కంటే ఎక్కువ ఉంటే జరిమానా రూ.150,000కి పెరుగుతుంది.

**అకౌంటెంట్ నివేదికలలో జాప్యానికి భారీ**

**జరిమానాలు:**

అకౌంటెంట్ నివేదికలను సకాలంలో సమర్పించడంలో విఫలమైతే సెక్షన్ 172 కఠినమైన జరిమానాలను కూడా విధిస్తుంది. పన్ను చెల్లింపుదారుల అకౌంటెంట్ నివేదికను దాఖలు చేయడంలో విఫలమైతే మొదటి నెలకు రూ.50,000 రుసుము చెల్లించాలి. ఆలస్యం కొనసాగితే ఈ జరిమానా రూ.1 లక్షకు పెరుగుతుంది. ఆడిట్‌లు, ప్రొఫెషనల్ నివేదికలను తేలికగా తీసుకునే అలవాటును వదిలివేయాలని ప్రభుత్వం స్పష్టంగా చెబుతోంది ఈ నియమం ముఖ్యంగా ఆడిట్‌లు తప్పనిసరి అయిన వ్యాపారాలు, నిపుణులను ప్రభావితం చేస్తుంది.

**పన్ను చెల్లింపులో అలసత్వానికి అవకాశం లేదు:**

అయితే, సాధారణ పన్ను చెల్లింపుదారులకు కొంత ఉపశమనం కల్పించారు. ఆదాయపు పన్ను రిటర్న్‌లను ఆలస్యంగా దాఖలు చేయడానికి రుసుము పరిమితం చేశారు. రూ.5 లక్షల వరకు మొత్తం ఆదాయం ఉన్నవారికి, ఈ రుసుము గరిష్టంగా రూ.1,000 ఉంటుంది. ఇతర సందర్భాల్లో గరిష్ట రుసుము రూ.5,000. ఈ కొత్త వ్యవస్థ పన్ను చెల్లింపుదారులకు నియమాలను స్పష్టంగా అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని ప్రభుత్వం చెబుతోంది. మొత్తంమీద ఆర్థిక బిల్లు 2026 పన్ను సమ్మతిలో అలసత్వానికి ఆస్కారం లేదని స్పష్టం చేస్తుంది.

# 40 ఏళ్ల వయసులో మీ డబ్బుతో ఇలా చేయండి!

# రిటైర్మెంట్ తర్వాత మీకు ఎలాంటి ఆర్థిక ఇబ్బంది ఉండదు!




40 ఏళ్లు ఆర్థికంగా కీలక దశ. ఈ వయస్సులో పెరుగుతున్న ఖర్చులు, పదవీ విరమణ భవిష్యత్తు కోసం ప్రణాళిక అవసరం. జీతం పెరిగినప్పుడు పెట్టుబడులు పెట్టడం, అప్పులను తగ్గించుకోవడం, 6-12 నెలల అత్యవసర నిధిని నిర్మించడం ముఖ్యం. కార్పొరేట్ హెల్త్ కవరేజ్ సరిపోదు; స్వతంత్ర బీమా అవసరం. 40 ఏళ్లు.. ఆర్థికంగా చాలా ప్రమాదకరం. మీరు ఇంతకు ముందు కంటే ఎక్కువగా సంపాదిస్తూ ఉంటారు. మీరు ఇంతకు ముందు కంటే ఎక్కువగా ఖర్చు చేస్తుంటారు. స్కూల్ ఫీజులు పెరుగుతాయి, తల్లిదండ్రుల వయస్సు, గృహ రుణాలు అంతులేనివిగా అనిపిస్తాయి. జీవనశైలి అప్‌గ్రేడ్‌లు మీరు గమనించకుండానే వస్తాయి. పదవీ విరమణ సిద్ధాంతపరంగా అనిపించడం మానేసి, అసౌకర్యంగా వాస్తవంగా అనిపించడం ప్రారంభించే దశాబ్దం కూడా ఇదే.

**మీకు 40 ఏళ్లు ఉంటే.. డబ్బు విషయంలో ఇలా వ్యవహరించండి!**

మీ జీతం పెరిగితే ప్రతి ఇంక్రిమెంట్‌లో కనీసం సగభాగాన్ని దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టండి. మీ రిస్క్ ప్రొఫైల్ ఆధారంగా చీూ, జూఖీ, ్రాఖీ, డైవర్సిఫైడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ వంటి మార్గాలను ఎంచుకోండి. ఎక్కువ పెట్టుబడి పెట్టడానికి పరిపూర్ణ సమయం కోసం వేచి ఉండకండి. మీ ఆదాయం అత్యధికంగా ఉన్నప్పుడు సరైన సమయం. మీ 40 ఏళ్ల వయసులో కూడా క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌లు లేదా వ్యక్తిగత రుణాలు ఉంటే రిటైర్మెంట్ నాటికి అవి చాలా భారం అవుతాయి. వాటిని వీలైనంత త్వరగా క్లియర్ చేసుకోండి. ఉద్యోగం లేకుండా మీ వద్ద ఉన్న సేవింగ్స్‌తో మీ 20 ఏళ్ల వయసులో మూడు నెలల ఖర్చులు సరిపోయి ఉండవచ్చు. మీ 40 ఏళ్ల వయసులో కనీసం ఆరు నుండి పన్నెండు నెలల వరకు లక్ష్యం పెట్టుకోండి. ఈ దశలో ఉద్యోగ నష్టాల నుండి కోలుకోవడం కష్టం. హెల్త్ ఇన్సూరెన్స్ కోసం కార్పొరేట్ కవర్ సరిపోదు. ఒకే ఆసుపత్రిలో చేరడానికి అనేక లక్షలు ఖర్చవుతుంది. స్వతంత్ర కుటుంబ ఫ్లోటర్ పాలసీని కొనుగోలు చేసి, సూపర్ టాప్ అప్‌ను యాడ్ చేసుకోండి. భారతదేశంలో వైద్య ద్రవ్యోల్బణం సాధారణ ద్రవ్యోల్బణం కంటే ఎక్కువగా ఉంది. మీ 40 ఏళ్లలో దీనిని విస్మరించడం వల్ల తరువాత పదవీ విరమణ పొదుపులు ఆవిరి అయిపోతాయి. మీ కుటుంబం మీ ఆదాయంపై ఆధారపడి ఉంటే, మీ జీవితానికి సరైన బీమా ఉండాలి. మీ 50 ఏళ్ల వయసు కంటే 40 ఏళ్ల వయసులో పెద్ద టర్మ్ ప్లాన్ చాలా చౌకగా ఉంటుంది. తక్కువ ప్రీమియంతో వస్తున్నప్పుడే తీసుకోవడం ఉత్తమం. 40 ఏళ్లలో ఉన్న చాలా మంది వ్యక్తులు చాలా సంవత్సరాలుగా కొనుగోలు చేసిన మ్యూచువల్ ఫండ్‌లు కలిగి ఉన్నారు. ఏకీకృతం చేయండి. పనితీరు తక్కువగా ఉన్న నిధులను తీసివేయండి. స్పష్టమైన లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిదీ సమలేఖనం చేయండి.

# విమానంలో బాలున్ని ఎక్కనివ్వని ఎయిర్‌లైన్స్.. తర్వాత ఏం జరిగిందో తెలుసా? షాకిచ్చిన కోర్టు



కేసును విచారించిన వినియోగదారుల కమిషన్ ఎయిర్‌లైన్స్ ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సిబ్బంది ప్రవర్తన ఇతరులను వేధించడం ద్వారా ఆనందం పొందినట్లుగా ఉందని కోర్టు పేర్కొంది. ఎయిర్‌లైన్స్ సమర్పించిన సర్క్యులర్ పూర్తిగా కల్పితమని కమిషన్ కనుగొంది. అంతర్జాతీయ విమానాలకు.. కేరళలోని ఎర్నాకుళం జిల్లా వినియోగదారుల కమిషన్ ఒక విమానయాన సంస్థకు భారీ జరిమానా విధించింది. ఈ కేసులో విమానయాన సిబ్బంది నియమాలను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, ఒక పిల్లవాడిని ప్రయాణించకుండా నిరోధించడం జరిగింది. ఈ నిర్లక్ష్యం ఒక కుటుంబానికి మానసిక క్షోభ, ఆర్థిక నష్టానికి దారితీసింది. ఈ సంఘటన జూలై 2013లో జరిగింది. జోసెఫ్ అనే ప్రయాణికుడు తన కుటుంబంతో కొచ్చి నుండి దోహా (ఖతార్) కు ప్రయాణిస్తున్నప్పుడు జరిగింది. అతను సమయానికి విమానాశ్రయానికి చేరుకుని బోర్డింగ్ పాస్ కోసం అభ్యర్థించాడు. కానీ విమానయాన పర్యవేక్షకుడు తన మైనర్ బిడ్డకు పాస్ ఇవ్వడానికి నిరాకరించాడు. ఆ పిల్లవాడి వీసా పాత పాస్‌పోర్ట్‌పై ముద్ర వేసినట్లు ఉందని, అందుకే అతను ప్రయాణించలేడని ఎయిర్‌లైన్ సిబ్బంది వాదించారు. జోసెఫ్ పాత, కొత్త పాస్‌పోర్ట్‌లను ఒకేసారి సమర్పించాడు. తల్లిదండ్రులకు పాస్‌లు మంజూరు అయ్యింది. కానీ పిల్లవాడిని వెనక్కి తీసుకున్నారు. దీనితో మొత్తం కుటుంబం ప్రయాణించకుండా ఆగిపోయింది. జోసెఫ్ సిబ్బందిని వేడుకుంటూ తాను ఏవైనా జరిమానాలు చెల్లిస్తానని చెప్పాడు. కానీ వారు నిరాకరించారు. ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్‌లో మరుసటి రోజు టిక్కెట్లను రద్దు చేసుకుని కొత్తవి కొనవలసి వచ్చింది. ఆశ్చర్యకరంగా మరుసటి రోజు ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ ఎటువంటి ప్రశ్నలు వేయకుండా అదే పాత పాస్‌పోర్ట్, వీసాను ఉపయోగించి ఆ బిడ్డకు బోర్డింగ్ పాస్ జారీ చేసింది. ఆ కుటుంబం దోహాకు సురక్షితంగా చేరుకుంది. ఇది మొదటి ఎయిర్‌లైన్ సిబ్బంది తప్పు అని నిరూపించింది. ఎమిరేట్స్ సిబ్బందికి ఇమ్మిగ్రేషన్ నియమాల గురించి పూర్తిగా తెలుసని జోసెఫ్ అన్నారు. అయితే అతన్ని ఆపిన విమానయాన సంస్థ తన తప్పును అంగీకరించే బదులు, ఖతార్ సర్క్యులర్‌ను ఉదహరించింది. దీనిని కోర్టు తరువాత మోసపూరితమైనదని తీర్పు ఇచ్చింది. 2026లో బంగారం, వెండి, రాగి ధరలు భారీగా పెరుగుతాయా బాబా వంగా అంచనా ఏంటి?

**ఎయిర్‌లైన్ వాదనలన్నీ కల్పితమే: కోర్టు**

కేసును విచారించిన వినియోగదారుల కమిషన్ ఎయిర్‌లైన్స్ ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సిబ్బంది ప్రవర్తన ఇతరులను వేధించడం ద్వారా ఆనందం పొందినట్లుగా ఉందని కోర్టు పేర్కొంది. ఎయిర్‌లైన్స్ సమర్పించిన సర్క్యులర్ పూర్తిగా కల్పితమని కమిషన్ కనుగొంది. అంతర్జాతీయ విమానాలకు ఇమ్మిగ్రేషన్ నియమాలు అన్ని విమానయాన సంస్థలకు ఒకటేనని కోర్టు పేర్కొంది. ఒక విమానయాన సంస్థ (ఎమిరేట్స్) ఒక ప్రయాణికుడిని అంగీకరించడం అసాధ్యం. మరొక విమానయాన సంస్థ అదే పత్రాన్ని నిలిపివేస్తుంది. ఇది సేవలో లోపానికి స్పష్టమైన నిదర్శనం.

# రైల్వే ప్రయాణికులకు బిగ్ అలర్ట్..! పలు రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే! లిస్ట్ ఇదే..



దక్షిణ మధ్య రైల్వే పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసింది. నిర్వహణ పనుల కారణంగా అక్టోబర్ 7, 8 తేదీలలో కాజీపేట-డోర్నకల్, విజయవాడ-గుంటూరు, సికింద్రాబాద్-వరంగల్ రూట్లలోని 8 రైళ్ల సేవలను నిలిపివేశాయి. దీంతో ప్రయాణికులకు రైళ్లు ముఖ్యమైన రవాణా మార్గంగా ఉండగా, ఈ రద్దు ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది. మన దేశంలో ప్రతి రోజు కొన్ని లక్షల మంది రైళ్లలో ప్రయాణిస్తూ ఉంటారు. అతి తక్కువ ఛార్జీలతో ఎక్కువ దూరం ప్రయాణించాలంటే రైళ్లకు మించిన మార్గం లేదు. పేద, మధ్యతరగతి వారికి రైల్వేలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. అయితే రద్దీని దృష్టిలో పెట్టుకొని పండగల సీజన్‌లో రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడుపుతూ ఉంటుంది. అలాగే కొన్ని సందర్భాల్లో రైళ్లను రద్దు కూడా చేస్తుంది. తాజాగా దక్షిణ మధ్య రైల్వే కొన్ని రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసింది. వాటి లిస్ట్ ఇలా ఉంది..

రైలు నంబర్ 67765 కాజీపేట-డోర్నకల్
రైలు నంబర్ 67766 డోర్నకల్ -విజయవాడ
రైలు నంబర్ 67768 విజయవాడ -- డోర్నకల్
రైలు నంబర్ 67767 డోర్నకల్ -- కాజీపేట
రైలు నంబర్ 67769 విజయవాడ -గుంటూరు
రైలు నంబర్ 67770 గుంటూరు -- విజయవాడ
రైలు నంబర్ 67761 సికింద్రాబాద్-వరంగల్
రైలు నంబర్ 67762 వరంగల్ -- సికింద్రాబాద్

నిర్వహణ పనుల కారణంగా ఈ రైళ్లు తాత్కాలికంగా రద్దు చేశారు. ఈ నెల 7 నుంచి 8వ తేదీ వరకు ఈ రైళ్లు రద్దు అయ్యాయి. ఆ తర్వాత యథా విధిగా నడవనున్నాయి.

# పెట్టుబడిదారుల అదృష్టాన్నే మార్చేసింది.. రూ.1 లక్ష పెట్టుబడిపై రూ.78 లక్షలు!



శుక్రవారం బిఎస్ఇలో కంపెనీ షేర్లు బలమైన ర్యాలీని చూశాయి. రోజు చివరిలో కంపెనీ షేర్లు 6.31% లేదా రూ.200.25 పెరిగి రూ.3374.65 వద్ద ముగిశాయి. ఇంట్రాడే గరిష్ట ధర రూ.3,491.80. ఈ కాలంలో కంపెనీ 52 వారాల గరిష్ట.. భారతీయ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడిదారులు ఎల్లప్పుడూ మల్టీబ్యాగర్ రాబడిని అందించగల స్టాక్‌ల కోసం వెతుకుతూ ఉంటారు. ఈ సందర్భంలో తంగమాయిల్ జ్యువెలరీ కీలక పాత్ర పోషించింది. శుక్రవారం కంపెనీ షేర్లు బలమైన ర్యాలీని చూశాయి. ఇది పెట్టుబడిదారుల ఉత్సాహాన్ని పెంచింది. గణాంకాల విషయానికొస్తే, ఈ స్టాక్ దాదాపు 10% పెరిగి రూ.3491.80 గరిష్ట స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా ఈ స్టాక్ గత 10 సంవత్సరాలలో పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించింది. రూ.1 లక్ష పెట్టుబడి రూ.78 లక్షలకు పైగా పెరిగింది. కంపెనీ పెట్టుబడిదారులకు బహుళ-బ్యాగర్ రాబడిని ఎలా అందించిందో తెలుసుకుందాం.

**రూ.లక్ష పెట్టుబడి రూ. 78 లక్షలు:**

తంగమయిల్ జ్యువెలరీ షేర్లు దీర్ఘకాలికంగా అద్భుతమైన రాబడితో పెట్టుబడిదారులను ఆశ్చర్యపరిచాయి. ఫిబ్రవరి 2016లో కంపెనీ షేర్ల ధర దాదాపు రూ.89.37గా ఉంది. ఆ సమయంలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారుడు దాదాపు 1,118 షేర్లను పొందేవాడు. రూ.50 లక్షల గృహ రుణంపై రూ.20 లక్షలు ఆదా.. ఎలాగో తెలిస్తే మైండ్ బ్లాంకే.. సూపర్ ట్రిక్! తదనంతరం జూలై 2023లో కంపెనీ 1:1 బోనస్ షేరు ఇష్యూను ప్రకటించింది. ప్రతి పెట్టుబడిదారుడు తన వద్ద ఉన్న ప్రతి షేర్‌కు ఒక బోనస్ షేరును అందుకున్నాడు. దీనితో షేర్ల సంఖ్య 2,236కి పెరిగింది. ఫిబ్రవరి 6, 2026 నాటికి, కంపెనీ స్టాక్ ధర రూ.3,491.80కి చేరుకుంది. ఈ 2,236 షేర్ల మొత్తం విలువ దాదాపు రూ.78.07 లక్షలు. ఈ పెట్టుబడి మల్టీబ్యాగర్‌కు బలమైన ఉదాహరణగా నిలిచింది.

**స్టాక్ మార్కెట్లో కంపెనీ పరిస్థితి**

శుక్రవారం బిఎస్ఇలో కంపెనీ షేర్లు బలమైన ర్యాలీని చూశాయి. రోజు చివరిలో కంపెనీ షేర్లు 6.31% లేదా రూ.200.25 పెరిగి రూ.3374.65 వద్ద ముగిశాయి. ఇంట్రాడే గరిష్ట ధర రూ.3,491.80. ఈ కాలంలో కంపెనీ 52 వారాల గరిష్ట ధర రూ.4,138.15. 52 వారాల కనిష్ట ధర రూ.1,526.45.

# సైబర్ ఎటాక్‌కు గురయ్యాయా? డబ్బులు కోల్పోయారా? అయితే మీకు నష్టపరిహారంగా రూ.25 వేలు వస్తాయి! ఎలాగంటే?




డిజిటల్ చెల్లింపులు సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, సైబర్ మోసాల ప్రమాదాన్నీ కలిగి ఉన్నాయి, ముఖ్యంగా వృద్ధులు సులభంగా లక్ష్యంగా మారుతున్నారు. వారి భయం, సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడాన్ని మోసగాళ్లు ఆసరా చేసుకుంటున్నారు. ఈ ముప్పును ఎదుర్కోవడానికి, చిన్న-విలువ మోసాలకు రూ. 25,000 వరకు నష్టపరిహారం చెల్లించాలని ప్రతిపాదించింది. కాయిన్‌కు రెండు వైపులు అన్నట్లు.. డిజిటల్ చెల్లింపులతో ఎంత సౌకర్యం ఉందో, అంతే ప్రమాదం కూడా ఉంది. కేవలం నగదు మాత్రమే చెలామణిలో ఉన్నప్పుడు దొంగతనాలు, దోపిడీలు జరిగిన సమయంలో ప్రజలు ఆర్థిక నష్టాలను చవిచూసేవారు. కానీ డిజిటిల్ చెల్లింపులు, బ్యాంకింగ్ వ్యవస్థ వచ్చిన తర్వాత సైబర్ మోసాలతో నొప్పి తెలియకుండా నిమిషాల్లోనే చాలా డబ్బు నష్టపోతున్నారు. ముఖ్యంగా ఈ సైబర్ క్రైమ్‌కు వృద్ధులే ఎక్కువగా బలవుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డిజిటల్ మోసానికి సంబంధించిన అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇందులో మోసగాళ్ళు సీనియర్ సిటిజన్ల భయం, సాంకేతిక అసౌకర్యం, నమ్మకాన్ని ఉపయోగించుకుని వారి జీవిత పొదుపును నిమిషాల్లో దోచుకున్నారు. అనేక సంఘటనలు చాలా తీవ్రంగా ఉన్నాయి, మోసానికి గురైన వృద్ధులు ఆత్మహత్యకు కూడా ప్రయత్నించారు. ఇప్పుడు పెరుగుతున్న ఈ ముప్పు దృష్ట్యా, డిజిటల్ చెల్లింపులలో డబ్బు కోల్పోయిన కష్టమర్లకు ఆర్థిక ఉపశమనం అందించడం గురించి మాట్లాడింది. వృద్ధులకు డిజిటల్ లావాదేవీలను మరింత సురక్షితంగా ఉంచాలని కూడా సూచించింది. ఫిబ్రవరిలో జరిగిన సమావేశంలో చిన్న-విలువ మోసపూరిత లావాదేవీలకు వినియోగదారులకు రూ.25,000 వరకు పరిహారం చెల్లించవచ్చని ప్రతిపాదించారు. డిజిటల్ మోసానికి గురైన బాధితులకు తక్షణ ఉపశమనం కల్పించడానికి, వ్యవస్థపై విశ్వాసాన్ని కొనసాగించడానికి ఇది ఉద్దేశించబడింది. డిజిటల్ మోసం వేగంగా పెరుగుతున్న సమయంలో ఈ నిర్ణయం పెద్ద రిలీఫ్‌ను అందిస్తుంది. డిజిటల్ మోసగాళ్ళు తరచుగా సీనియర్ సిటిజన్లను బ్యాంకు అధికారులు, పోలీసులు లేదా ప్రభుత్వ సంస్థలుగా నటిస్తూ బెదిరిస్తారు. కొన్నిసార్లు ఫేక్ అప్డేట్ల ముసుగులో లేదా కొన్నిసార్లు వారి ఖాతాలను బ్లాక్ చేస్తామని వారు లేదా వ్యక్తిగత సమాచారాన్ని సంగ్రహిస్తారు.

## మళ్లీ కలిసిన హిట్ జోడీ.. శ్రీవిష్ణు 'మృత్యుంజయ్' నుంచి హీరోయిన్ పవర్ ఫుల్ పోస్టర్ విడుదల

టాలీవుడ్ వెర్సటైల్ హీరో శ్రీవిష్ణు నటిస్తున్న లేటెస్ట్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ్




టాలీవుడ్ వెర్సటైల్ హీరో శ్రీవిష్ణు నటిస్తున్న లేటెస్ట్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ్' విలక్షణమైన కాన్సెప్ట్‌లతో ప్రేక్షకులను అలరించే శ్రీవిష్ణు, ఈసారి ఒక గ్రిప్పింగ్ సస్పెన్స్ డ్రామాతో మన ముందుకు వస్తున్నారు. ఫిబ్రవరి 27న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, చిత్ర యూనిట్ ప్రమోషన్ల జోరు పెంచింది. ఇందులో భాగంగా చిత్ర కథానాయిక రేబా మోనికా జాన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో రేబా జాన్ గతంలో ఎన్నడూ చూడని విధంగా ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో మెరవబోతోంది. ఆమె పాత్ర పేరు 'సీతా పరుశురామ్' అని రివీల్ చేస్తూ విడుదల చేసిన పోస్టర్‌లో ఆమె ఖాకీ డ్రెస్సులో చాలా ఇంటెన్సివ్‌గా కనిపిస్తోంది. ఇక ఈ పోస్టకు "వివరాల మధ్య దాగి ఉన్న ఆ నీడల యుద్ధం... అప్పుడే సీత పరశురామ్ ఈ వేటలోకి ప్రవేశిస్తోంది" అనే క్యాప్షన్ జత చేసి అంచనాలను పెంచారు. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సందీప్ గున్నం, వినయ్ చిలకపాటి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి చివరి వారంలో థియేటర్లలోకి రాబోతున్న ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్, శ్రీవిష్ణు బాక్సాఫీస్ వద్ద మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకునేలా కనిపిస్తోంది. శ్రీవిష్ణు, రేబా మోనికా జాన్ కలిసి నటించిన 'సామజవరగమన' గతంలో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఆ సినిమాలో వీరిద్దరి మధ్య ఉన్న కెమిస్ట్రీ, కామెడీ ప్రేక్షకులను బాగా అలరించింది. ఇక ఇప్పుడు 'మృత్యుంజయ్' కోసం ఈ హిట్టు కాంబో మళ్ళీ చేతులు కలపడం సినిమాపై అంచనాలను పెంచుతోంది. అయితే, ఈసారి వారు వినోదం కంటే సీరియస్ ఇన్వెస్టిగేషన్, సస్పెన్స్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేయబోతున్నారని అర్థమవుతోంది.

## హైదరాబాద్‌లో దోమల బెడదపై రాజమౌళి కొడుకు సెటైరికల్ వీడియో



హైదరాబాద్‌లో దోమల బెడదపై ప్రముఖ దర్శకుడు రాజమౌళి కుమారుడు కార్తికేయ ఓ వీడియోను పోస్ట్ చేశాడు. షూటింగ్ సమయంలో అక్కడ పనిచేస్తున్నవాళ్లు, నటులు దోమలు కుడుతుంటే ఇబ్బంది పడుతున్నట్టు వీడియోలో కనిపిస్తుంది. హైదరాబాద్‌లో దోమల బెడదపై ప్రముఖ దర్శకుడు రాజమౌళి కుమారుడు కార్తికేయ ఓ వీడియోను పోస్ట్ చేశాడు. షూటింగ్ సమయంలో అక్కడ పనిచేస్తున్నవాళ్లు, నటులు దోమలు కుడుతుంటే ఇబ్బంది పడుతున్నట్టు వీడియోలో కనిపిస్తుంది. తెల్లవారుజామున 2గంటలకు పరిస్థితి అని కార్తికేయ ఈ వీడియోకు క్యాప్షన్ ఇచ్చారు. దోమల కారణంగా షూటింగ్‌లో చాలా ఇబ్బందిపడినట్టు కనిపిస్తోంది. అంతే కాకుండా దోమల కారణం సరిగా షూటింగ్ చేసుకోలేక ఇబ్బందిపడినట్టు ఉంది. వీడియోలో కార్తికేయ, మలయాళ స్టార్ ఫహాద్ ఫాజిల్‌తో పాటు మరికొందరు ఉన్నారు. ఇక ఇటీవల సైతం హైదరాబాద్ లో దోమలు పెరిగిపోయాయి అంటూ మీడియాలో కథనాలు వచ్చాయి. అంతే కాకుండా దోమలను నిర్మూలించడానికి సరైన పరికరాలు లేవని, నిధులు లేవని అధికారులు చెబుతున్నట్టు వార్తలు వినిపించాయి. ఇక ఇప్పుడు ప్రముఖ డైరెక్టర్ కుమారుడు షూటింగ్ తీసుకోలేని పరిస్థితి ఉందని చెబుతూ వీడియోను షేర్ చేయడంతో వైరల్ అవుతోంది. ఈ వీడియోకు నెటిజన్లు, హైదరాబాద్ వాసులు నిజంగానే హైదరాబాద్ లో పరిస్థితి ఇలానే ఉంది అంటూ కామెంట్ చేస్తున్నారు.

## పక్కకి తప్పుకొండమ్మా.. సంక్రాంతి బరిలో పవన్ కళ్యాణ్ సినిమా..!

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా రాజకీయాల్లో బిజీగా ఉంటూనే, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్(ఞుఞుఅ ఖుశ్రీఞుఅ) తన సినీ అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.

పక్కకి తప్పుకొండమ్మా.. సంక్రాంతి బరిలో పవన్ కళ్యాణ్ సినిమా..



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా రాజకీయాల్లో బిజీగా ఉంటూనే, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్(ఞుఞుఅ ఖుశ్రీఞుఅ) తన సినీ అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' (ఖఘ్ను దీష్ఘుస్త్ఖ్ ాఅఅస్త్రష్ట)విడుదల కాబోతుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా ప్రమోషన్లతో పాటు తన కొత్త ప్రాజెక్టుపై కూడా పవన్ దృష్టి పెట్టడంతో మెగా అభిమానుల్లో కొత్త జోష్ నింపుతోంది. తాజా సమాచారం ప్రకారం, మార్చి నెలలోనే పవన్ కళ్యాణ్ మరో భారీ ప్రాజెక్టును ప్రారంభించనున్నారట. ప్రముఖ దర్శకుడు సురేందర్ రెడ్డితో పవన్ మొదటిసారి చేతులు కలుపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాను మార్చి 19న ఉగాది సందర్భంగా గ్రాండ్‌గా ప్రారంభించబోతున్నారని టాక్. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ మొదటి వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు టాక్. ఈ సినిమా షెడ్యూల్స్ విషయంలో చిత్ర బృందం పక్కా ప్లానింగ్‌తో ఉన్నట్లు తెలుస్తోంది. పవన్ రాజకీయాలకు ఆటంకం కలగకుండా, వేగంగా షూటింగ్ పూర్తి చేసి వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా (2027)జనవరి 12న థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. స్టైలిష్ మేకింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే సురేందర్ రెడ్డి, పవన్‌ను సరికొత్త గ్యాంగ్‌స్టర్ లుక్‌లో ఎలా చూపిస్తారనేది ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

## 'అవకాశాలు రావాలంటే పక్కలోకి వెళ్లాల్సిందే'.. సంచలన విషయాలు బయటపెట్టిన నటి



సినిమా ఇండస్ట్రీలోని చీకటి నిజాలు సినిమాల్లో రాణించాలని, పెద్ద నటి కావాలని కలలు కంటూ వచ్చే అమ్మాయిలకు క్యాస్టింగ్ కౌచ్ అనేది ఒక పెద్ద శాపంగా మారింది.

సినిమా ఇండస్ట్రీలోని చీకటి నిజాలు సినిమాల్లో రాణించాలని, పెద్ద నటి కావాలని కలలు కంటూ వచ్చే అమ్మాయిలకు క్యాస్టింగ్ కౌచ్ అనేది ఒక పెద్ద శాపంగా మారింది. ఇప్పటికే చాలా మంది నటీమణులు తమకు ఎదురైన చేదు అనుభవాలను బయటపెట్టగా, తాజాగా మలయాళ నటి కని కుశ్రు చెప్పిన విషయాలు అందరినీ షాక్‌కు గురిచేస్తున్నాయి. హీరోయిన్లను అవకాశాల పేరుతో ఎలా ట్రాప్ చేస్తారో, వారు ఎంత నీచానికి దిగజారుతారో ఆమె బయటపెట్టింది. కని కుశ్రుతి అంటే మలయాళంలో మంచి గుర్తింపు ఉన్న నటి. 'బిర్యానీ' వంటి చిత్రాలతో అంతర్జాతీయ అవార్డులు కూడా అందుకుంది. మన తెలుగులో మహేష్ బాబు నటించిన 'స్పైడర్' సినిమాలో కూడా ఆమె ఒక కీలక పాత్రలో కనిపించి మెప్పించింది.దఇంత ప్రతిభ ఉన్నప్పటికీ, ఆమెకు ఇండస్ట్రీలో లైంగిక వేధింపులు తప్పలేదు. అది తనకు చాలా బాధ కలిగించిందని చెప్తూ.. "నేను మంచి నటిని కావాలని ఇండస్ట్రీకి వచ్చాను. కానీ ఇక్కడ ప్రతిభ కంటే కమిట్‌మెంట్ ఇస్తేనే అవకాశాలు వస్తాయని అర్థమైంది. నాతో నేరుగా మాట్లాడటానికి భయపడే కొందరు మేకర్స్, ఏకంగా మా అమ్మ దగ్గరికి వెళ్లి అడిగేవారు. నీ కూతురు మాకు కమిట్‌మెంట్ ఇస్తేనే తనకి సినిమాలో ఛాన్స్ ఇస్తామని మొహం మీదే చెప్పేవారు" అని ఆవేదన వ్యక్తం చేసింది. మనస్థాపంతో సినిమాలకు బ్రేక్ ఇలాంటి వేధింపులు భరించలేక కని కుశ్రుతి చాలా సార్లు సినిమాలకు దూరంగా ఉంది. నటిగా తనను తాను నిరూపించుకునే అవకాశం ఇవ్వకుండా, కేవలం శారీరక సుఖం కోసమే తనను చూస్తున్నారని ఆమె మనస్తాపం చెందింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోకపోవడంతో, ఇష్టం లేకపోయినా మళ్ళీ నటన వైపు రావాల్సి వచ్చిందని ఆమె కన్నీళు పెట్టుకుంది. కని చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.

## నాని బర్త్‌డే స్పెషల్.. 'ది ప్యారడైజ్' నుంచి ఫస్ట్ సింగిల్..




నాచురల్ స్టార్ నాని సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఫస్ట్ సినిమాతోనే మంచి విజయం సాధించాడు.

నాచురల్ స్టార్ నాని 'అష్టాచమ్మ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఫస్ట్ సినిమాతోనే మంచి విజయం సాధించాడు. ఆ తర్వాత ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ చిత్రాల్లో నటించి మెప్పించాడు. మెయిన్‌గా నాచురల్‌గా యాక్టింగ్ చేస్తూ ఆడియన్స్‌లో పక్కింటి అబ్బాయి అనే ప్లేస్ సంపాదించుకున్నాడు. ఓ పక్క హీరోగా మరో పక్క నిర్మాతగా ఫుల్ బిజీ బిజీగా ఉంటున్నాడు. ఇక నాని ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇందులో భాగంగా ఆయన ప్రజెంట్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' శ్రీకాంత్ ఓదెల(ాతీఅఃఖుత్స్త్ర ాఽవశ్రీఖ) డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి(ాబఽష్ఘుఽఖుతీ జష్ట్రవతీబఽబతీఅ) ప్రొడ్యూస్ చేస్తున్నారు. అయితే ఈ సినిమాలో కయాదు లోహార్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మోహన్ బాబు కీరోల్ ప్లే చేస్తున్నారు. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్డేట్స్ అన్నీ ఆకట్టుకోగా ఈ మూవీ కోసం అభిమానులు ఎగ్జైటెడ్‌గా ఎదురు చూస్తున్నారు. అయితే నాని బర్త్‌డే (ఫిబ్రవరి 24న) స్పెషల్‌గా ది ప్యారడైజ్ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఆ దిశగా సాంగ్ వర్క్ జరుగుతుందట. కాగా ఈ చిత్రానికి అనిరుధ్(ూఅఅతీబఽష్ట్ర) సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇక సినిమా తర్వాత నాని హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజిత్(ాబయిత్‌ష్ట్ర)తో సాలిడ్ ప్రాజెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. అనౌన్స్మెంట్ తోనే మంచి బజ్ అందుకున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది.

## వేటకు సిద్ధమైన 'జననాయగన్'.. విడుదలపై వీడిన సస్పెన్స్

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ లీర్‌లో 69వ చిత్రంగా, ఆయన చివరి సినిమాగా వస్తున్న 'జననాయగన్' వేటకు సిద్ధమైన 'జననాయగన్'.. విడుదలపై వీడిన సస్పెన్స్



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ కెరీర్‌లో 69వ చిత్రంగా, ఆయన చివరి సినిమాగా వస్తున్న 'జననాయగన్' కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. రాజకీయాల్లోకి వెళ్తున్న విజయ్ నుంచి వస్తున్న ఫుల్ లెంగ్త్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదల కావాల్సి ఉంది. కానీ, సెన్సార్ బోర్డు అభ్యంతరాలు, కోర్టు కేసుల కారణంగా విడుదల వాయిదా పడింది. దాదాపు నెల రోజుల ఉత్కంఠ తర్వాత, మద్రాస్ హైకోర్టు క్లియరెన్స్‌తో వివాదాలన్నీ క్లియర్ కావడంతో.. ఈ చిత్రం ఇప్పుడు విడుదలకు సిద్ధమైంది. తాజా సమాచారం ప్రకారం, 'జననాయగన్' చిత్రాన్ని ఫిబ్రవరి 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి సర్టిఫికెట్‌ను జారీ చేసింది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే నటిస్తుండగా.. బాబీ డియోల్, మమిత బైజు, ప్రియమణి, ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. అనిరుధ్ రవిచందర్ అందించిన సంగీతం ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. విజయ్ వెండితెరపై కనిపించే చివరి సినిమా కావడంతో, ఫిబ్రవరి 20న బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. బాక్సాఫీసు వద్ద విజయ్ వేటకు సిద్ధమయ్యాడని కామెంట్లు పెడుతున్నారు.

## తారకరామ కాలనీలో విద్యుత్ ఎక్స్‌ప్రెస్ లైన్ పనులకు శ్రీకారం....



ఓదెల/ఫిబ్రవరి 07 **ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని తారకరామ కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యలకు పరిష్కారం దిశగా గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టింది. గత కొంతకాలంగా కాలనీలో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించిన ఓదెల గ్రామ సర్పంచ్ సతీష్ స్పందించారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగేలా ఎక్స్‌ప్రెస్ లైన్ ఏర్పాటు పనులను ఆయన ప్రారంభించారు.కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను సర్పంచ్ సతీష్ పరిశీలిస్తూ, విద్యుత్ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ నాయక్, లైన్‌మన్ రాజనర్సయ్య, వార్డు సభ్యులు రాపెల్లి రాజయ్య, గొర్ల శ్రీనివాస్, గోపతి ప్రవీణ్, దాసరి కోటి, సారయ్య తదితరులు పాల్గొన్నారు. ఎక్స్‌ప్రెస్ లైన్ ఏర్పాటు వల్ల ఇకపై విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేస్తూ, సమస్యపై వెంటనే స్పందించిన సర్పంచ్ సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి...

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు...



మంథని/ఫిబ్రవరి 07 **ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు ఈనెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక వ్యతిరేకమైనవని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తొలగించి దాని స్థానంలో తీసుకొచ్చిన వి.బి.జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అన్నారు. 2025 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతులకు నష్టం కలిగించే విత్తన చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికులు, ఉద్యోగులు రైతులు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ రోజున మంథని మండల కేంద్రంలో నిర్వహించే ర్యాలీ, ప్రదర్శనల్లో అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూడిద గణేష్, మల్లేష్, చందు, గట్టయ్య, శ్రావణ్, అర్జున్, రాజయ్య, భాగ్య, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం...



వెల్దుర్తి//ఫిబ్రవరి 07 **ఆకాంక్ష :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గమైన వెల్దుర్తి మండల కేంద్రం లోని సచివాలయం1 పరిధిలో ఐసిడిఎస్ వెల్దుర్తి ప్రాజెక్టు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లో, షాపుల వద్ద ప్రజలకు బాల్య వివాహం నిర్మూలిద్దాం అనే నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి వీఆర్వో ఉమన్న గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అమ్మాయిలకు 18 సంవత్సరాలు పూర్తయ్యే వరకు వివాహం చేయకూడదని, చట్ట విరుద్ధంగా బాల్య వివాహాలు నిర్వహించినట్లయితే కఠిన శిక్షలు విధించబడతాయని తెలిపారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి పట్టణంలోని అంగనవాడి కేంద్రాల నుండి 12 మంది వర్కర్లు పాల్గొన్నారు.జిఎంఎస్కె షాహినా బేగం, గ్రామ ప్రజలు మరియు ఇతరులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దళితులకు రక్షణ కల్పించి దళిత సంఘాలకు గన్ లైసెన్ ఇవ్వాలి...

### ఏపీ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నవీన్ మాదిగ డిమాండ్...



వెల్దుర్తి/ఫిబ్రవరి 07 **ఆకాంక్ష :** దళితులపై జరుగుతున్న వివక్ష, దాడులు, అన్యాయాల కారణంగా వారి జీవన భద్రత తీవ్రంగా దెబ్బతింటోందని, వెంటనే రక్షణ కల్పించాల్సిందిగా ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు.పత్తికొండ ఆర్ఎంబి గెస్ట్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ ఆధ్వర్యంలో కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని పలు గ్రామాలలో దళితులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, సామాజిక బహిష్కరణలు, పోలీసుల నిర్లక్ష్యం వంటి అంశాలను వినతి పత్రంలో వివరించారు.ఈ సందర్భంగా దాదిపోగు నవీన్ మాదిగ మాట్లాడుతూ దళితులు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను వినియోగించుకునే పరిస్థితి జిల్లాలో లేకుండా పోతోంది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సక్రమంగా నమోదు కావడం లేదు. బాధితులకు న్యాయం జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించాలి" అని అన్నారు.జిల్లా కన్వీనర్ టైలర్ రాముడు మాదిగ మాట్లాడుతూ.. దళితుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు, బాధిత కుటుంబాలకు భద్రత కల్పించాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అయ్యన్న, పెద్ద రంగడు తదితరులు పాల్గొని జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.వినతి పత్రాన్ని స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నేతలు తెలిపారుద

## ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాలను మోసం చేసినది కాంగ్రెస్ ప్రభుత్వమే....

### మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్...



గోదావరిఖని//ఫిబ్రవరి 07 **ఆకాంక్ష :** ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఇంచార్జ్ కోప్పుల ఈశ్వర్ తీవ్రంగా విమర్శించారు. రామగుండం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారి ఆధ్వర్యంలో 48, 9, 39, 11, 43, 42, 13, 55, 57 డివిజన్ల పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కోప్పుల ఈశ్వర్ పాల్గొని ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలు వాటిని మరచిపోవాలనే ఉద్దేశంతో గతంలో కేసీఆర్‌ను తిట్టడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా చేసుకుందని, అదే ధోరణిని ఇప్పుడు ముఖ్యమంత్రి కొనసాగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదని, హామీలు చెప్పడమే తప్ప అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ ఆడపడుచులకు కేసీఆర్ పాలనలో బతుకమ్మ చీరల పంపిణీ జరిగిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకానికి 'ఇందిరమ్మ' పేరు పెట్టి చీరల పంపిణీ నిలిపివేసి మహిళలను మోసం చేసిందని ఆరోపించారు. అలాగే దివ్యాంగులకు నెలకు నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి చివరికి అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్రోహానికి నిదర్శనమని అన్నారు.గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి పేదలకు ఉచిత విద్యను అందించిన మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడిన కోప్పుల ఈశ్వర్, తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహుల జాబితా రాస్తే మొదటి పేరు చంద్రబాబు నాయుడుది, రెండో పేరు రేవంత్ రెడ్డిదే అవుతుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగుల ఓట్లు తీసుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి చివరకు నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. రైతులకు అలవిగాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కనీసం ఒక్క యూరియా బస్తా కూడా అందించలేని దద్దమ్మ ప్రభుత్వమని విమర్శించారు. జాబ్ నోటిఫికేషన్లు ఇస్తున్నామంటూ మాటలకే పరిమితమై ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ మోసాలకు బుద్ధి చెప్పాలంటే రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను ఆయన కోరారు. రామగుండం ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుని బీఆర్ఎస్‌కు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

## బంగారం.. అలంకరణే కాదు.. మహిళల జీవన మనుగడ.. సాధికారత కూడాను!

**ఇండియన్ కల్చర్‌లో 'బంగారం'ది కీలకపాత్ర. అందుకేనేమో ప్రపంచంలోని మొత్తం బంగారంలో భారతీయ మహిళలే సుమారు 11% సొంతం చేసుకున్నారు.**



ఏ నలుగురు మహిళలు కలిసినా వారిమధ్య ఎక్కువగా చర్చకు వచ్చే అంశాల్లో బంగారం (శ్రశ్రీః) సబ్జెక్ట్ తప్పక ఉండే ఉంటుంది! గోల్డ్ బ్యాంగిల్స్, బంగారు జుంకాలు, అందమైన వడ్డాణం.. ఆకట్టుకునే నెక్లెస్.. మిల మిలా మెరిసే ముక్కు పుడకా.. ఇలా ఎన్నో రకాల డిజైనర్ గోల్డ్ జ్యువెల్లరీస్ గురించి ఆసక్తిగా మాట్లాడుకోవడం కామన్... బట్ వై..? అంటే.. భారతీయ మహిళలకు గోల్డ్ కేవలం అలంకరించుకునే లగ్జరీ వస్తువు మాత్రమే కాదు. అది ఆత్మగౌరవంతో, జీవన మనుగడతో ముడిపడి ఉంటున్నది. విద్య, వ్యాపారం, ఆరోగ్య సంరక్షణకు జీవనధారంగా నిలుస్తున్నది.

### అందమే కాదు.. ఆర్థిక వనరు

అందమైన ఆభరణాల రూపాన్ని సంతరించుకొని మహిళల్ని ఆనంద పారవశ్యంలో ముంచేయడమే కాదండోయ్.. బంగారం వారి జీవితాన్ని సక్సెస్ తీరాలవైపు మలుపు తిప్పుతుంది కూడా. ఆర్థికంగా నిలదొక్కుకోవడంలో, కుటుంబాలను సంరక్షించుకోవడంలో కీ రోల్ పోషిస్తుంది. ఆపద సమయంలో ఆదుకునే ఆర్థిక శక్తిగా మారుతుంది. అందుకే గోల్డ్ రేట్ పెరిగినా.. తగ్గినా ప్రత్యక్షంగానో, పరోక్షంగానే అది భారతీయ మహిళల జీవితాలను తప్పక ప్రభావితం చేస్తుంది. మీరు చూస్తూనే ఉన్నారుగా.. ఆ మధ్య సామాన్య ప్రజలకు అందనంత ఎత్తుకు దూసుకెళ్తూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ప్రస్తుతం కాస్త తగ్గుతూ వస్తుండటంతో ఎంతోమంది మగువల ముఖాలపై చిరునవ్వులు విరబూస్తున్నాయి. ఎందుకంటే.. జీవితంలో గోల్డ్ ఒక పవర్ ఫుల్ ఎమోషన్!

### భారతీయ మహిళలే గ్రేట్..

వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం.. ఇండియన్ కల్చర్‌లో 'బంగారం'ది కీలకపాత్ర. అందుకేనేమో ప్రపంచంలోని మొత్తం బంగారంలో భారతీయ మహిళలే సుమారు 11% (దాదాపు 24,000-25,000 టన్నులు) సొంతం చేసుకున్నారు. ఇది అమెరికా, జర్మనీ, స్విట్జర్లాండ్ వంటి దేశాల అధికారిక రిజర్వ్‌ల కంటే కూడా ఎక్కువని తెలిస్తే ఆశ్చర్యం కలగకమానదు. నిత్య జీవితంలో ఆర్థిక పరిస్థితులు, ఆత్మాభిమానం, ఆత్మగౌరవం, శుభకార్యాలు, సంప్రదాయాలు వంటి అనేక అంశాలతో ముడి పడి ఉండటమే ఈ బంగారు విలువకు భారత దేశంలో అంత క్రేజ్ మరి. ముఖ్యంగా వివాహాల సమయంలో ఇది స్త్రీ ధనంగా, తల్లుల నుంచి కుమార్తెలకు ఇచ్చే ఆస్తిగా, ఆర్థిక అనిశ్చితి సమయాల్లో లిక్విడిటీగా ఉపయోగపడుతుంది. అప్పులెక్కువైనప్పుడో, అర్జంట్‌గా డబ్బు అవసరమైనప్పుడో బంగారం ఉంటే.. ఆదుకుంటుందనే ధైర్యం.. ఆత్మ స్థైర్యానికేం కొదువలేదు భారతీయ నారీమణుల్లో.

### కుటుంబ ఎదుగుదలలో..

అప్పులు పుట్టనప్పుడు, ఆర్థిక సమస్యలు తలెత్తినప్పుడు, ఉద్యోగాలు ఊడినప్పుడు చేతిలో చిల్లి గవ్వలేకపోతే.. ఎవరూ ఆదుకోకపోతే.. ఆ ఇంటి మహిళ ఒంటిమీద బంగారమే దిక్కు అంటుంటారు పెద్దలు. ఇది వందకు వందశాతం నిజంగా నిజం.. కేవలం మహిళలకే కాదు. కుటుంబాల ఎదుగుదలకు సైతం బంగారం అవసర పడుతున్నది. వ్యాపారాలు ప్రారంభించడానికి, పిల్లల చదువులకు, పెద్దల వైద్య ఖర్చులకు సహాయపడుతున్నది. ఇక బ్యాంకులు లేదా ఫార్మల్ ఫైనాన్స్ సిస్టమ్‌లో పూర్తి యాక్సెస్ లేని మహిళలకు బంగారమే ఒక పోర్టబుల్, విజిబుల్ ఆస్తి అని చెప్పొచ్చు. గోల్డ్ లోన్స్ ద్వారా త్వరగా డబ్బు పొందడంలో ఇది సహాయపడుతుంది. దీనికి ద్రవ్య విలువ ఉంటుంది కాబట్టి అంత వాల్యూ మరి. జీవితంలో బంగారం కొనడం, ధరించడం ఒక అవసరం కావచ్చు. కానీ అది మాత్రమే పూర్తి జీవితం అని మాత్రం ఫిక్స్ అవ్వకండి అటున్నారు నిపుణులు. కుటుంబ జీవితం, ప్రేమానురాగాలు ఈ బంగారం కంటే కూడా విలువైనవని తెలిసినప్పుడు దాని నిర్వహణ, ప్రాధాన్యతల మధ్య సమతుల్యత, సాధికారత సాధ్యం అవుతుందని మహిళలు తెలుసుకోవాలి.

## రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ నియంతలా వ్యవహరిస్తున్నారు...

### మాయమాటల కాంగ్రెస్ పాలనకు చెక్ పెట్టాలి...

### బీఆర్ఎస్ పార్టీని దీవించి అభ్యర్థులను గెలిపించండి...

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..





గోదావరిఖని//ఫిబ్రవరి 07(ఆకాంక్ష) : మాయమాటలతో ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేస్తోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలతో అధికారం దక్కించుకుని ఇప్పుడు ఆరు గ్యారంటీల మాట ఎత్తకుండా ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.రామగుండం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసి 48, 9, 39, 11, 43, 42, 13, 55, 57 డివిజన్ల పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ఉందని ఆరోపించారు. రామగుండంలో రాక్షస పాలన నడుస్తోందని, పెద్ద వ్యాపారుల ఇళ్లను కూల్చివేసి వారిని రోడ్డుపై పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గంలో విధ్వంసమే కనిపిస్తోందని, దీనిపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, ఎదిరిస్తే బెదిరింపులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. అభివృద్ధి పేరిట విధ్వంసం జరుగుతోందని, రాత్రిపూట దొంగల మాదిరిగా మైసమ్మ దేవాలయాలు, దుకాణాలు కూల్చి వేయడం నిత్యకృత్యంగా మారిందని విమర్శించారు. రామగుండంలో నియంత పాలన కొనసాగుతోందని, దాన్ని అంతమొందించాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ నియంతలా వ్యవహరిస్తూ ఎన్నికల్లో గెలవలేక బీఆర్ఎస్ అభ్యర్థులను పోలీసులతో బెదిరించి విత్‌డ్రాలు చేయించారని ఆరోపించారు. చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చి వారిని రోడ్డుపై పడేయడం, ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, నిలదీస్తే దాడులు చేయడం ఇక్కడ సాధారణమైందన్నారు. అబద్ధాలకు, మోసాలకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి, అధికారం వచ్చిన తర్వాత మర్చిపోవడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందన్నారు. రేవంత్ సర్కార్ ప్రజలను వంచించిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రతీ ఇంటికీ అభయహస్తం కార్డు పేరుతో హామీలు ఇచ్చి నమ్మబలికి గెలిచిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం లేదన్నారు. 420 హామీలు, ఆరు గ్యారంటీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండేళ్లు గడుస్తున్నా వాటి ఊసే లేదని దుయ్యబట్టారు. వృద్ధులు,వితంతువులు, బీడీ కార్మికులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు కళాశాలలకు వెళ్లే బాలికలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యాభరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి ఏ ఒక్క పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. రాజీవ్ యువకిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని ఇప్పుడు వాటి జాడే లేదన్నారు.కాంగ్రెస్ మోసపూరిత పాలనకు చెక్ పెట్టాలంటే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరుకంటి చందర్ గారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపుఅయులయ్య యాదవ్, పెంట రాజేష్, నడిపెల్లి మురళీధర్ రావు, పర్లపల్లి రవి నారాయణదాసు, మారుతి, పార్టీ అభ్యర్థులు కోలుగూరి సాయి కుమార్ (చింటూ), కటుకు స్వప్న, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## రామగుండంలో అరాచక పాలనకు స్వస్తి చెప్పాలి....

### సామరస్య పాలనతోనే అభివృద్ధి సాధ్యం...

### బీఆర్ఎస్ అభ్యర్థి తాటికంటి శ్రీలత రాజబాబు పిలుపు....



గోదావరిఖని//ఫిబ్రవరి 07 **ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ లక్ష్మీపురం, ఎఫ్‌సీఐ గేట్, వీర్లపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తాటికంటి శ్రీలత రాజబాబు ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు ఇకపై అరాచక పాలనకు స్వస్తి చెప్పాలని, బెదిరింపులు, కక్ష సాధింపులతో కాకుండా సామరస్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే పాలన అవసరమని అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అనేక హామీలు అమలుకాక ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆమె విమర్శించారు. ప్రజలను మాయమాటలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, ఇచ్చిన హామీలను అమలు చేసిన తరువాతే ఓటు అడగాలని డిమాండ్ చేశారు. హామీలపై



నిలదీయడం ప్రజల హక్కు అని స్పష్టం చేశారు.డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే వ్యక్తిగా తనను ఒక అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పేదల గృహాలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ, అదే తరహా అభివృద్ధిని డివిజన్‌లో కొనసాగించేందుకు తాను సేవకుడిలా పనిచేస్తానని చెప్పారు. ప్రజల సమస్యలు తన సమస్యలుగా భావించి, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పరిష్కారాలు అందిస్తానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం ప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డివిజన్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ, కారు గుర్తుకు ఓటు వేసి తాటికంటి శ్రీలత రాజబాబును గెలిపించాలని పలువురు కోరారు.

### బెదిరింపులు కాదు. అభివృద్ధిపై చర్చకు రండి

## జగన్‌కు మంత్రి సవిత సవాల్



రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వేగవంతమైన అభివృద్ధి దిశగా పాలన సాగుతున్న తరుణంలో వైసీపీ నాయకులు బెదిరింపులు కాదని, అభివృద్ధిపై చర్చకు రావాలని మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. బెదిరింపులు, హింసాత్మక వ్యాఖ్యలు చేయడం బదులుగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చకు రావాలని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. కడప టీడీపీ కార్యాలయంలో శనివారం కడప పార్లమెంట్ అధ్యక్షుడిగా చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డితో పాటు 42 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన

మంత్రి సవిత మాట్లాడుతూ, అన్న ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాతే బడుగు, బలహీన వర్గాలకు అధికారంలో భాగస్వామ్యం దక్కిందన్నారు. అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తున్నారన్నారు.. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీలో కష్టపడ్డవారికి గుర్తింపు లభిస్తోందని, యువతకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు.

సూపర్ సిక్స్ విజయవంతం

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, "సూపర్ సిక్స్" పథకాలు విజయవంతమయ్యాయని తెలిపారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు, రాష్ట్ర రహదారులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత టీడీపీ కార్యకర్తలపై ఉందన్నారు.

"కడపలో క్లీన్ స్వీప్ మా లక్ష్యం"

రాబోయే ఎన్నికల్లో కడప జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలు, పార్లమెంట్ స్థానాన్ని కూడా కూటమి కైవసం చేసుకుంటుందని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో టీడీపీ బలంగా ఉందని, సుమారు నాలుగున్నర లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని తెలిపారు. ఇటీవల జరిగిన ఉపఎన్నికల్లో వచ్చిన ఫలితాలు కూటమికి అనుకూల వాతావరణాన్ని సూచిస్తున్నాయని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు హింసాత్మక వ్యాఖ్యలు చేయడం సరికాదని, ప్రజాస్వామ్యంలో చర్చే మార్గమని అన్నారు.

టీటీడీ లడ్డూ అంశంపై వ్యాఖ్యలు

తిరుమల లడ్డూ నాణ్యతపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో,

## ఏఐ, మిషన్ లర్నింగ్ లో ఖని విద్యార్థినికి గోల్డ్ మెడల్...




గోదావరిఖని//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : గోదావరిఖని సింగరేణి ఉద్యోగి లక్ష్మీ కాంతారావు కూతురు కైలాస మోనా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లర్నింగ్ విభాగంలో బంగారు పతకం సాధించింది. శనివారం హైదరాబాద్ జేఎన్టీయూ లో నిర్వహించిన స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పి.కిషన్ కుమార్ రెడ్డి మోనాకు బంగారు పతకంతో పాటు పట్టా అందించి, అభినందించారు. స్థానిక విఠల్ నగర్ నివాసి, సింగరేణి ఆర్జి-3, ఓసిపి-2లో డ్రైవర్ గా విధులు నిర్వహించే కైలాస లక్ష్మీ కాంతారావు, సంధ్యారాణి దంపతుల ద్వితీయ కుమార్తె మోనా ఇంజనీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లర్నింగ్ విభాగంలో హుజురాబాద్ కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో డిగ్రీలో యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను బంగారు పతకం సాధించడంలో తన తల్లిదండ్రుల కృషి, మేనమామ ప్రోత్సాహం ఎంతో ఉందని, కాలేజీ అధ్యాపక బృందం తనకు ఎంతో సహకరించారని తెలుపగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమార్తె సాధించిన విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.




### నాగర్‌కర్నూల్ జిల్లా ఇమ్యునైజేషన్

## కార్యక్రమాలపై ఆకస్మిక తనిఖీలు...

రికార్డులు, డ్యూ లిస్టలపై ప్రత్యేక దృష్టి..

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సురేష్ బాబు..



నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : నాగర్‌కర్నూలు జిల్లాలో ఇమ్యునైజేషన్ కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షించేందుకు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సురేష్ బాబు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో ప్రతి చిన్నారికి సమయానికి టీకాలు అందేలా చూడడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బిజినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తిమ్మాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు తిమ్మాజిపేట పీహెచ్‌సీ పరిధిలోని గుమ్మకొండ వ్యాక్సిన్ సెషన్ సైట్‌ను ఆయన సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న రొటీన్ ఇమ్యునైజేషన్ సేవల అమలు విధానాన్ని పరిశీలించి, వ్యాక్సిన్ రికార్డులు, డ్యూ లిస్టలను సవివరంగా తనిఖీ చేశారు.లబ్ధిదారుల వివరాల నమోదు, పిల్లల టీకాల స్థితి, పెండింగ్ డ్యూ కేసుల గుర్తింపు వంటి అంశాలను సమీక్షించిన డా. సురేష్ బాబు, ఎవరూ టీకాలు మిస్ కాకుండా కచ్చితమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. డ్యూ లిస్టల ఆధారంగా పిల్లలను గుర్తించి వెంటనే టీకాలు వేయాలని, అవసరమైన చోట ఇంటింటి సర్వేలు నిర్వహించాలని సూచించారు. రికార్డు నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని, ఆన్లైన్ నమోదును సమయానికి పూర్తిచేయాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని తెలిపారు. ప్రతి స్థాయిలో సమన్వయం ఉండాలని, వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో ఆయన ఏపీఓ ఎన్.డి.వి. చారి, జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, వీ.సీ.సి.ఎమ్. దివ్య, బిజినేపల్లి వైద్య అధికారి డా. శివ కుమార్, తిమ్మాజిపేట వైద్య అధికారి డా. ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## ప్రజల అభిమానాన్ని చూరగొంటున్న సీపీఐ(ఎం)...



నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రెండో వార్డులో సీపీఐ(ఎం) అభ్యర్థి ఆర్. శ్రీనివాసులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలే తమ ఎజెండాగా పనిచేస్తామని, గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. హామీల పేరుతో అధికారంలోకి వచ్చి అమలు చేయని పార్టీలను ఈ ఎన్నికల్లో బొంద పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజల, కార్మికుల, కూలీల పక్షాన ఎప్పుడూ నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్షలు..



నాగర్‌కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 9వ, 11వ తరగతుల ప్రవేశానికి నిర్వహించిన నవోదయ ఎంపిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన మొత్తం 19 పరీక్షా కేంద్రాల్లో ఈ ప్రవేశ పరీక్షలు నిర్వహించారు.పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ నియమించిన తనిఖీ అధికారులు, నవోదయ విద్యాలయ అధికారులు పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. అదే విధంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచారు.9వ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తం 1,520 మంది విద్యార్థులు నమోదు కాగా, వారిలో బాలురు 804, బాలికలు 716 మంది ఉన్నారు. ఇందులో 1,067 మంది పరీక్షకు హాజరుకాగా, బాలురు 577, బాలికలు 490 మంది పరీక్ష రాశారు. గైర్హాజరైన వారి సంఖ్య 453గా ఉండగా, అందులో బాలురు 227, బాలికలు 226 మంది ఉన్నారు.11వ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తం 3,072 మంది నమోదు కాగా, బాలురు 1,404, బాలికలు 1,667, థర్డ్ జెండర్ ఒకరు ఉన్నారు. వీరిలో 2,353 మంది పరీక్షకు హాజరయ్యారు. హాజరైన వారిలో బాలురు 1,031, బాలికలు 1,321, థర్డ్ జెండర్ ఒకరు ఉన్నారు. ఈ తరగతిలో గైర్హాజరైన వారి సంఖ్య 719గా నమోదైంది. అందులో బాలురు 371, బాలికలు 348 మంది ఉన్నారు. మొత్తంగా అన్ని కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి లోపాలు తలెత్తకుండా నవోదయ ప్రవేశ పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.




### ఏడుపాయల్లో నాగ్సాన్‌పల్లి

## రజకుల శ్రమతో దేవాలయం ముస్తాబు...



మెదక్//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : ఉమ్మడి మెదక్ జిల్లాలో అతి పవిత్రమైన పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గాభవాని దేవస్థానం మహాశివరాత్రి జాతరకు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఈ సందర్భంగా నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన రజకులు అమ్మవారి సన్నిధానంలో తమ వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ సంప్రదాయ పద్ధతిలో సున్నం జాజు పనులు చేపడుతున్నారు. దేవస్థానం పైన ఉన్న పెద్ద పెద్ద బండరాళ్లపై సున్నం జాజు పట్టెలు వేస్తూ ఆలయ ప్రాంగణానికి మరింత శోభను తీసుకొస్తున్నారు.ఈనెల 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు మహాశివరాత్రి జాతర ఘనంగా జరగనుంది. ఈ మహోత్సవానికి రాష్ట్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి సుమారుగా 15 లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని ఆలయ పరిసరాలు శుభ్రంగా, సురక్షితంగా ఉండేలా సంప్రదాయ సేవలతో రజకులు ముందుకు వస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎర్ర చాకలి శంకరయ్య, ఎర్ర చాకలి రమేష్, ఎర్ర చాకలి మల్లేశం, కరచాకలి దుర్గయ్య, కరచాకలి మల్లేశం తదితర రజకులు పాల్గొని ఆలయ ముస్తాబు పనుల్లో శ్రమిస్తున్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయ సేవలు ఏడుపాయల జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ గోప్యత కాపాడాలి...

నాగర్‌కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు వినియోగిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓట్ల గోప్యతను కాపాడాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగిస్తున్నారని పేర్కొన్న ఆయన, ఓట్ల లెక్కింపు సమయంలో అనేక వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపడితే ఏ ఉద్యోగి లేదా ఉపాధ్యాయుడు ఎవరికీ ఓటు వేశారో గుర్తించే అవకాశం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఓటరు గోప్యత సూత్రానికి విరుద్ధమని స్పష్టం చేశారు.ఈ పరిస్థితిని నివారించేందుకు పోస్టల్ ఓటింగ్‌లో ప్రస్తుతం ఉపయోగిస్తున్న పెన్నుతో రైట్ లేదా టిక్ మార్క్ విధానం బదులు, పోస్టల్ బ్యాలెట్‌పై స్వస్తిక్ గుర్తును ఉపయోగించే విధానాన్ని అమలు చేసి, సాధారణ ఓట్లతోపాటే పోస్టల్ బ్యాలెట్లను లెక్కించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలా చేయడం ద్వారా ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఓటు గోప్యత పూర్తిగా రక్షించబడుతుందని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ఓటరు గోప్యత అంశంపై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) తరఫున రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వినతి తెలియజేస్తున్నామని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు పవిత్రతను కాపాడేందుకు తగిన నిర్ణయాలు తీసుకోవాలని తెల్కలపల్లి పెంటయ్య విజ్ఞప్తి చేశారు.

### జడ్పిహెచ్ఎస్ గంగారం పాఠశాలలో

## పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు...



నాగర్‌కర్నూల్ టౌన్/ఫిబ్రవరి 07 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పరిధిలోని జడ్పిహెచ్ఎస్ గంగారం పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం హిందీ పండితుడు కందుకూరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ప్రేరణ తరగతుల్లో భాగంగా మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ చందోజి రావు విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ ఎలా సాధించాలి, ఎలా చదవాలి, ఎలా రాయాలి అనే అంశాలపై విలువైన సూచనలు చేశారు. సమయ నిర్వహణ ఎంతో ముఖ్యమని, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిరంతర అధ్యయనం చేయాలని, ఉపాధ్యాయులు ఇచ్చే సూచనలు, సలహాలను తప్పకుండా పాటించాలని విద్యార్థులకు సూచించారు. పట్టుదల, ఇష్టం, శ్రద్ధ ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని, కష్టపడి చదివితే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయని డాక్టర్ చందోజి రావు అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రఘునందన్ రావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో కీలకమైనవని, ఇప్పటి నుంచే లక్ష్యంతో చదవాలని సూచించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వడ్డెమాన్ రాజారాం, ప్రకాష్, మొహమ్మద్ రాజప్ప, రాములు, కొములయ్య, పీటీ శ్రీకాంత్ రెడ్డి, నందకిశోర్, అశోక్ కుమార్ తదితర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ చందోజి రావును పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రేరణ తరగతులు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని విద్యార్థులు పేర్కొంటూ నిర్వాహకులకు, అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా తండాలకు అభివృద్ధి బాటలు

రూ.71 లక్షల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన...



నాగర్‌కర్నూల్ టౌన్‌ఫిబ్రవరి 07 ఆకాంక్ష : గ్రామీణ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి రహదారులే ప్రధాన ఆధారమని మరోసారి రుజువైంది. నాగర్‌కర్నూల్ జిల్లా మండల పరిధిలోని కల్వకుంట తండా నుంచి మాండి మాన్య నాయక్ తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కల్వకుంట తండా సర్పంచ్ సరోజ మాన్య నాయక్ ప్రారంభించారు.ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా మంజూరైన రూ.71 లక్షల నిధులతో ఈ బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. తండాలకు రహదారులు బాగుంటేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, మెరుగైన రోడ్డు సౌకర్యాల వల్ల విద్య, వైద్యం, మార్కెట్ వంటి మౌలిక సదుపాయాలు ప్రజలకు మరింత చేరువవుతాయని ఆమె వివరించారు. ఈ రోడ్డు పూర్తయితే తండాల మధ్య రాకపోకలు సులభమై ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.బీటీ రోడ్డు ఏర్పాటు ద్వారా రైతులు తమ పంటలను సులభంగా మార్కెట్‌కు తరలించే అవకాశం లభిస్తుందని, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు సురక్షితంగా చేరుకునే వీలు కలుగుతుందని సర్పంచ్ సరోజ మాన్య నాయక్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య సేవలు వేగంగా అందే పరిస్థితి ఏర్పడుతుందని, ఉపాధి అవకాశాలు పెరిగి స్థానిక ఆర్థికాభివృద్ధికి ఈ రోడ్డు దోహద పడుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా తండాలకు సులభంగా చేరే మార్గం ఏర్పడుతుందని అన్నారు.మొత్తంగా ఈ బీటీ రోడ్డు నిర్మాణం తండా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఈ శరత్ చంద్ర, వార్డు సభ్యులు ధర్మానాయక్, ఆంజనేయులు, ముత్యాలమ్మ, మార్వాని, గ్రామ పెద్దలు పాండు రాజు వస్య తదితరులు పాల్గొన్నారు.

## వనపట్ల యుపిఎస్ పాఠశాలకు దాతల ఉదార సహాయం...



నాగర్‌కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల గ్రామ యుపిఎస్ పాఠశాలకు దాతలు అందించిన ఉదార సహాయంతో విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధే లక్ష్యంగా ముందుకొచ్చిన దాతలు ఆదర్శంగా నిలిచారు.నేతాజీ పబ్లిక్ స్కూల్ అధినేత కోట్ల నిరంజన్ రెడ్డి పాఠశాలకు 42 ఇంచుల పానాసోనిక్ టీవీని విరాళంగా అందజేశారు. ఈ టీవీ ద్వారా విద్యార్థులు వివిధ విద్యా ఛానళ్లను వీక్షించి విజ్ఞానానికి సంబంధించిన అంశాలను సులభంగా, ఆసక్తిగా నేర్చుకునే అవకాశం కలుగనుంది. ఆధునిక బోధన పద్ధతులకు ఇది ఎంతగానో ఉపయోగ పడనుంది.అదేవిధంగా మాజీ ఎంపీటీసీ అల్వాల్ రెడ్డి విలువైన లైబ్రరీ పుస్తకాలను పాఠశాలకు అందజేశారు. ఈ పుస్తకాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించి, వారి జ్ఞాన పరిధిని విస్తరించనున్నాయి. బిల్డర్ గోవర్ధన్ రెడ్డి లైబ్రరీ ర్యాక్స్‌ను విరాళంగా ఇచ్చి పాఠశాల అభివృద్ధికి తోడ్పడ్డారు. లైబ్రరీ సదుపాయాలు మెరుగు పడటంతో పుస్తకాలను సక్రమంగా నిర్వహించే వీలు ఏర్పడింది.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో సరళంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు పెంచడంలో ఇలాంటి సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. దాతల సేవా భావం విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని, విద్యకు సామాజిక భాగస్వామ్యం ఎంతైనా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాగ్సన్‌పల్లి లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహణ...




మెదక్/ఫిబ్రవరి 07 ఆకాంక్ష : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్‌పల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, పరిపాలనా అవగాహన పెంపొందించేలా కార్యక్రమాన్ని రూపొందించారు.స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులు, అధికారులుగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయుడిగా విద్యార్థి ప్రవీణ్ బాధ్యతలు నిర్వహించగా, జిల్లా విద్యాశాఖ అధికారిగా సంధ్య, మండల విద్యాధికారిగా రాయగిరి పాత్రలు పోషించారు. అలాగే వైష్ణవి, విజయలక్ష్మి, భవాని, రాజు, తరుణ్, కార్తీక్, పూజ, లావణ్యలు ఉపాధ్యాయులుగా తరగతులు నిర్వహించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీరుద్దీన్‌తో పాటు ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్ కుమార్, సిద్దేశ్వర్, రేఖలు పర్యవేక్షించారు.ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆకుల రామకిషన్ గారు హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలంటే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు పరిపాలనా వ్యవస్థపై అవగాహన కల్పించిందని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన ఈ స్వయం పరిపాలన దినోత్సవం అందరి మన్ననలు పొందింది.

## మాదకద్రవ్యాలకు 'నో' మార్షల్ ఆర్ట్స్‌కు 'యెస్'

గీతాంజలి కిడ్స్ స్కూల్‌లో తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్...




నాగర్‌కర్నూల్‌ఫిబ్రవరి 07 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించాలనే లక్ష్యంతో మార్షల్ ఆర్ట్స్‌ను ప్రోత్సహిస్తున్నామని తైక్వాండో జిల్లా అధ్యక్షులు డా. లయన్ తెప్ప శ్రీనివాస్ తెలిపారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని గీతాంజలి కిడ్స్ స్కూల్‌లో నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్న వయస్సులోనే క్రీడలతో పాటు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందితే విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని, శారీరకంగా మానసికంగా బలంగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 మంది విద్యార్థులు కలర్ బెల్ట్ టెస్ట్‌లో పాల్గొన్నారు. పంచెస్, బ్లాక్స్, పుంసే, కిక్స్, ఫైట్ వంటి వివిధ విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి ఉత్తీర్ణత సాధించారు. శిక్షణలో చూపిన నైపుణ్యం, క్రమశిక్షణకు గాను విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్లు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గీతాంజలి కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రిన్సీ జార్జ్ మరియు డా. తెప్ప శ్రీనివాస్ తమ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో జర్నల్ సెక్రటరీ రవికుమార్, ట్రెజరర్ మాస్టర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు. మార్షల్ ఆర్ట్స్ ద్వారా విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, స్వీయరక్షణ నైపుణ్యాలు, ఆరోగ్యకర జీవన విధానం పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. గీతాంజలి కిడ్స్ స్కూల్ యాజమాన్యం ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించింది.

### శ్రమజీవుల కష్టం తెలిసిన

## శ్రమ శక్తి అవార్డు గ్రహీత ఇనుముల సత్యం...

54వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి ఇనుముల సత్యం జోరు ప్రచారం...



గోదావరిఖని/ఫిబ్రవరి 07 ఆకాంక్ష : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 54వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తు అభ్యర్థి ఇనుముల సత్యం ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటోంది.శ్రమజీవుల కష్టాలను ప్రత్యక్షంగా తెలిసిన వ్యక్తిగా, శ్రమశక్తి అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన ఇనుముల సత్యం శనివారం డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. ప్రతి గడపను తట్టుతూ ప్రజల సమస్యలను వింటూ, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని హామీ ఇస్తూ సాగుతున్న ఆయన ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది.డివిజన్‌లోని కాలనీలు, వీధులు, వసతి ప్రాంతాలన్నింటిలోనూ సత్యం ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని పలువురు ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భరోసా ఇస్తున్నారు. ఏ ఇంటికి వెళ్లినా, ఏ గడపను తట్టినా సత్యం విజయంపై ప్రజల్లో స్పష్టమైన నమ్మకం వ్యక్తమవుతోంది. "ఈసారి 54వ డివిజన్‌లో ఇనుముల సత్యం గెలుపు ఖాయం" అని ప్రజలే బహిరంగంగా చెప్పుకోవడం ప్రచార వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చింది. ప్రచారంలో సత్యం చూపుతున్న ఆత్మవిశ్వాసం, ప్రజలతో కలిసిపోయే స్వభావం, స్థానిక సమస్యలపై అవగాహన ఆయనకు ప్రధాన బలంగా మారాయి. కారు గుర్తు వేగంగా దూసుకుపోతుందన్న భావన డివిజన్ అంతటా బలపడుతోంది. ప్రజా ఆదరణతో సాగుతున్న ఈ ప్రచారం ఎన్నికల ఫలితాలపై కీలక ప్రభావం చూపుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మొత్తంగా 54వ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ఇనుముల సత్యం ప్రచారం ఇతర పార్టీల్లో దడ పుట్టించేలా సాగుతోంది. ప్రజల ఆశీస్సులతో, ఉత్సాహభరిత వాతావరణంలో గెలుపు బాటలో ముందుకు దూసుకెళ్తున్న సత్యం ప్రచారం ఎన్నికల సమరం చివరి దశలో మరింత ఉత్కంఠను రేపుతోంది.



## 41వ డివిజన్‌లో కారు గుర్తుకు ప్రజల నీరాజనం...

గెలుపు బాటలో దూసుకుపోతున్న నీరటి శ్రీనివాస్...



గోదావరిఖని/ఫిబ్రవరి 07 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో బీఆర్ఎస్ కారు గుర్తు ప్రచారం జోరుగా కొనసాగుతోంది. బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నీరటి శ్రీనివాస్‌కు డివిజన్ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. వాడ వాడా, ఇల్లు ఇల్లూ తిరుగుతూ ఆయన చేస్తున్న ప్రచారం ప్రజల మనసులు గెలుచుకుంటోంది. ఎక్కడ చూసినా కారు గుర్తుపై నమ్మకం, నీరటి శ్రీనివాస్‌పై విశ్వాసం స్పష్టంగా కనిపిస్తోంది.డివిజన్‌లో కారు గుర్తు వేగం పెరగడంతో అధికార పార్టీతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీల్లో ఆందోళన మొదలైంది. ప్రజల స్పందన చూస్తే బీఆర్ఎస్ అభ్యర్థి వైపే మొగ్గు స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. నీరటి శ్రీనివాస్ ప్రచార శైలి, ప్రజలతో మమేకమయ్యే తీరు, సమస్యలపై అవగాహన కలిగిన మాటతీరు డివిజన్ వాసులను ఆకట్టుకుంటున్నాయి.ప్రచారంలో గులాబీ దళం సమష్టిగా పాల్గొంటూ ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. బీఆర్ఎస్ శ్రేణులు క్రమశిక్షణతో ప్రచారం నిర్వహిస్తుండగా, ప్రతి గడప వద్ద నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. "కారు గుర్తుకే ఓటు వేస్తాం" అంటూ ప్రజలు స్వయంగా హామీ ఇస్తూ నీరటి శ్రీనివాస్‌కు దీవెనలు అందిస్తున్నారు. డివిజన్ అంతటా ఆయనకు మద్దతు వెల్లువలా పెరుగుతోంది.41వ డివిజన్‌లో ఏ నోట విన్నా "మచ్చలేని చంద్రుడు నీరటి శ్రీనన్న" అనే మాటే వినిపిస్తోంది. అభ్యర్థి వ్యక్తిత్వం, రాజకీయ అనుభవం, ప్రజలకు అందుబాటులో ఉండే స్వభావం ఆయనకు అదనపు బలం అవుతున్నాయి. ఈ ప్రచార జోరు గెలుపుకు నాందిగా మారబోతుందన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.మొత్తంగా చూస్తే 41వ డివిజన్‌లో బీఆర్ఎస్ కారు గుర్తు గెలుపు బాటలో దూసుకుపోతుండగా, నీరటి శ్రీనివాస్ విజయం దిశగా పయనిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలి..

## తపస్ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్ డిమాండ్...



మెదక్//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా పాపన్నపేటలో ఫిబ్రవరి 7న నిర్వహించిన తపస్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తప్పకుండా నెరవేర్చాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం పి ఆర్ సి కమిటీ నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులపై భారం మోపుతున్న టెట్ అంశాన్ని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. జిపిఎఫ్ నిధులు ఆలస్యం కాకుండా వెంటనే విడుదలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్థికపరమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే రాష్ట్ర రాజధానిలో భారీ ధర్నాకు సిద్ధమవుతామని వోడ్నాల రాజశేఖర్ హెచ్చరించారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం తపస్ ఎప్పటికీ రాజీపడదని, అవసరమైతే పోరాటాల ద్వారా సాధించుకుంటామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, జలా సిద్ధు, రాష్ట్ర బాధ్యులు దుబాషి భాస్కర్, దేశ్ భాస్కర్, చల్లా లక్ష్మణ్, రంగారెడ్డి, ఆర్వీ రామారావు, వెంకటస్వామి, జిల్లా కోశాధికారి మంగ నర్సిములు, సప్న శ్రీ, రేఖ సుజాత, ఉమాదేవి, భాగ్య, సాగరిక, అర్చన, రామచందర్, చక్రవర్తి, నాగిరెడ్డి, ఈగ కృష్ణమూర్తి,పోచయ్య, మెట్టు శేఖర్, నాయన నరేందర్, రాజు, యాదగిరి, కొలవేణు, దుర్గాప్రసాద్, ప్రసాద్ రెడ్డి, బిక్షపతి, సంతోష్, అల్లం ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 57వ డివిజన్‌లో 'కుర్చీ' నినాదంతో దూసుకెళ్తున్న స్వతంత్ర అభ్యర్థి గుండు రాజు...



గోదావరిఖని//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి గుండు రాజు ప్రచారం ఊపందుకుంది. ఎక్కడ చూసినా "కుర్చీ కుర్చీయంటూ ప్రజలు స్వచ్ఛందంగా నినాదాలు చేయడం, బహిరంగంగా మద్దతు పలకడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజల నోళ్లో నాలుకలాగా అన్న తమ్ముడు కొడుకులా ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతున్న గుండు రాజు ప్రచార శైలి డివిజన్ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది.డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా స్పష్టమైన విజన్‌తో, సంక్షేమమే ఎజెండాగా గుండు రాజు ప్రజల మధ్యకు వెళ్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరుస్తానన్న సంకల్పంతో సాగుతున్న ఆయన ప్రచారం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. ముఖ్యంగా కాకతీయ నగర్, ద్వారకా నగర్, ఎన్టీఆర్ నగర్లలో శనివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభించింది.మనవాడే మన మధ్య ఉండే వ్యక్తి" అన్న భావనతో ప్రజలు గుండు రాజును ఆదరిస్తున్నారు. సమస్యలు చెబితే వెంటనే స్పందిస్తాడన్న నమ్మకం, స్వయం ఉపాధి రంగాల్లో ప్రజలను ఎలా చైతన్యవంతం చేస్తానో స్పష్టంగా వివరించే తీరు ప్రజలను ఆకర్షిస్తోంది. కులం, మతాలకు అతీతంగా అందరికీ సమాన న్యాయం చేస్తానన్న హామీతో ముందుకు సాగుతున్న ఆయన మాటలకు ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారు.



డివిజన్ అంతటా గుండు రాజు గెలుపు ఖాయమన్న చర్చ నడుస్తుండటంతో ప్రధాన పార్టీల్లో ఆందోళన కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రచారంలో కనిపిస్తున్న ఉత్సాహం, ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న ఆదరణ చూస్తే 57వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి గుండు రాజు విజయ దిశగా దూసుకుపోతున్నారన్న భావన బలపడుతోంది.

## శ్రీలలిత సహస్రనామ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శివదీక్ష స్వాములకు అన్నప్రసాద సేవలు...



నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓం నగర్ కాలనీలో శ్రీలలిత సహస్రనామ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శివదీక్ష స్వాములకు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ట్రస్ట్ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఓం నగర్ కాలనీ బోర్డు సమీపంలో కాలినడకన వెళ్లే శివభక్తులు, శివదీక్ష స్వాములకు ప్రతిరోజూ మడితో కూడిన అన్నప్రసాదాన్ని మధ్యాహ్న సమయంలో అందజేస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షురాలు మిడిదొడ్డి వరలక్ష్మి తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో అల్పాహారం, పండ్ల పంపిణీ కూడా నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ నెల 12వ తేదీ వరకు శివదీక్ష స్వాముల కోసం పండ్ల పంపిణీతో పాటు ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అన్నప్రసాదం, అల్పాహార వసతులను ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళాభక్తులు స్వచ్ఛతతో భక్తిశ్రద్ధలతో పంపిణీ చేస్తున్నారని వివరించారు. ఈ సేవా కార్యక్రమాల వివరాలకు 9247425889 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు, శివదీక్ష స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఈ అన్నదాన సేవలు భక్తుల నుంచి విశేష ప్రశంసలు పొందుతున్నాయి

## శివదీక్షా స్వాములకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం...



నాగర్‌కర్నూల్ టౌన్/ఫిబ్రవరి 07 ఆకాంక్ష : బిజినేపల్లి మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం పాదయాత్రగా వెళ్తున్న శివదీక్షా స్వాములు, భక్తుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి. ప్రసన్న తెలిపారు.మంగనూరు గ్రామంలోని కే.ఎల్.ఐ సమీపంలో ఉన్న హనుమాన్ దేవాలయం వద్ద శనివారం ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ జాలం నాగయ్య ప్రారంభించారు. పాదయాత్రలో ఉన్న శివ స్వాములు ఆరోగ్యంగా శ్రీశైలం చేరుకునేలా అవసరమైన ప్రథమ చికిత్స సేవలు అందించాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. శిబిరంలో రక్తపోటు, షుగర్ పరీక్షలు, జ్వరం, శరీర నొప్పులు, కాళ్ల గాయాలకు తక్షణ చికిత్సతో పాటు అవసరమైన మందులు పంపిణీ చేశారు.ఈ ఆరోగ్య శిబిరంలో మహిళా ఆరోగ్య కార్యకర్త పి. జ్యోతి, ఆశా కార్యకర్తలు శారద, కృష్ణవేణి, నాగమ్మ, బాలమణి, పద్మ, అనితలు సేవలందించారు. పెద్ద సంఖ్యలో శివ స్వాములు, భక్తులు శిబిరాన్ని వినియోగించుకున్నారు. భక్తుల భద్రత, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని వైద్య అధికారులు తెలిపారు.

## వడ్డేమాన్‌లో శనేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో తిలతైలాభిషేక పూజలు...



నాగర్ కర్నూల్/ఫిబ్రవరి 07 ఆకాంక్ష : శ్రీ విశ్వవసు సంవత్సరం మాఘమాసం కృష్ణపక్షం షష్ఠి శనివారం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా బీజినేపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో వెలసిన శనేశ్వర స్వామికి భక్తులు శనిగ్రహ దోష నివారణార్థం తిలతైలాభిషేక పూజలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శ్రీసార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిలతైలాభిషేకాలు, అర్చనలు, దీపారాధనలు నిర్వహించడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ మాఘమాసంలో శనేశ్వర స్వామిని భక్తితో కొలిచిన వారికి స్వామివారి అనుగ్రహంతో విశేష ఫలితాలు లభిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ జన్మరీత్యా, గోచారరీత్యా కలిగే శనిగ్రహ దోషాల నివారణకు శక్తిమేరకు స్వామివారిని పూజించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులు రుద్రాభిషేక పూజలు, అర్చనలు నిర్వహించారు. నందీశ్వర స్వామికి ప్రత్యేక అర్చన పూజలు చేసి అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి. సుగుణమ్మ, కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీరశేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని పూజల్లో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం...



గోదావరిఖని/ఫిబ్రవరి 07 ఆకాంక్ష : రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల సౌలభ్యార్థం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్‌కు శనివారం విశేష స్పందన లభించింది. ఎన్‌టీపీసీ, టిటిఎస్, ఎంప్లాయీ డెవలప్మెంట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో తొలి రోజైన శనివారం అన్ని డివిజన్లకు కలిపి మొత్తం 116 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలైనట్లు అధికారులు వెల్లడించారు.ఎన్నికల విధుల్లో నిమగ్నమైన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఈ సౌకర్యం ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకునే ఉద్యోగులు కూడా ఆఖరి రోజైన ఫిబ్రవరి 8, ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్‌ను సందర్శించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఉద్యోగుల భాగస్వామ్యం కీలకమని, అందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ం

## బెల్ట్ షాపుల వల్ల వీధుల్లో ఏరులై పారుతున్న మద్యం...



భద్రాద్రి కొత్తగూడెం//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని ఉప్పసాక గ్రామ పంచాయతీలో అక్రమంగా వెలిసిన బెల్ట్ షాపులు, గుడుంబా అమ్మకాల కారణంగా గ్రామంలో సామాజిక అశాంతి నెలకొంది. గుడి, బడి అన్న తేడా లేకుండా బజార్ ప్రాంతంలో రెండు బెల్ట్ షాపులు నడుస్తుండటంతో గ్రామ ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఉప్పసాక గ్రామ పంచాయతీ మహిళలు భద్రాచలం సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. మద్యానికి బానిసైన వ్యక్తులు రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం సేవించి రోడ్లపై అల్లర్లు సృష్టిస్తూ గ్రామ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారని తెలిపారు. తాగిన మద్యం సీసాలను ఇళ్ల ముందులు, వీధులు, పరిసర ప్రాంతాల్లో పారవేయడంతో అపరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతోందని పేర్కొన్నారు.బెల్ట్ షాపుల కారణంగా మహిళలు, విద్యార్థులు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారని, గ్రామంలో సురక్షిత వాతావరణం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులు, గుడుంబా అమ్మకాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుని వాటిని మూసివేయాలని, గ్రామ ప్రజలకు ఈ సమస్య నుంచి విముక్తి కల్పించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను గ్రామ ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

## మంథని మున్సిపల్ 1వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కిన్నెర వెన్నెల కాంగ్రెస్‌లో చేరిక..



మంథని//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : మంథని పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 1వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిన్నెర వెన్నెల మరియు కళ్యాణ సునీత,సిద్దు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఖాజజ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కిన్నెర వెన్నెలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మంథని వ్యవసాయ కమిటీ చైర్మన్ కు దుదుల వెంకన్న,మాజీ జెడ్పిటిసి మూల సరోజన, మాజీ కౌన్సిలర్ పాపారావు, మాజీ వార్డ్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, ఉరకొండ గణేష్, పెద్దపెల్లి స్వామి, ఇతర కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 6వ వార్డు అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం..

### అభ్యర్థిని గన్నేవేన జ్యోతి రాజేందర్...



పెద్దపల్లిటౌన్//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 6వ వార్డు బీజేపీ అభ్యర్థిని గన్నేవేన జ్యోతి రాజేందర్ తన ఎన్నికల ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. శనివారం వార్డులో ఇంటింటికీ తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలతో సన్నిహితంగా మమేకమై వార్డు అభివృద్ధిపై తన దృక్పథాన్ని వివరించారు.ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆమె భర్తతో పాటు బీజేపీ నాయకులు మాట్లాడుతూ, తమ కుటుంబానికి రాజకీయంగా సుదీర్ఘ చరిత్ర ఉందని తెలిపారు. గతంలో జ్యోతి రాజేందర్ తండ్రి శాసన సభ్యునిగా పోటీ చేసి సుమారు 6,000 ఓట్లు సాధించారని గుర్తు చేశారు. అప్పటి నుంచి నేటి వరకు తమ కుటుంబం ఏ పార్టీ మారకుండా నిబద్ధతతో బీజేపీలోనే కొనసాగుతోందని పేర్కొన్నారు. ఆ విశ్వాసం, ప్రజల ఆశీర్వాదంతోనే ఈసారి జ్యోతి రాజేందర్ 6వ వార్డు నుంచి పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. వార్డు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చదువుకున్న యువకులు, యువతులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందిస్తామని జ్యోతి రాజేందర్ హామీ ఇచ్చారు. అలాగే వార్డులో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడం, సైడ్ కాలువలు, స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి రూపాయిని పక్కదారి పట్టకుండా నేరుగా వార్డు ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తానని ఆమె భరోసా ఇచ్చారు. వార్డు ప్రజలు తమపై చూపుతున్న ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని జ్యోతి రాజేందర్ కోరారు.

## బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శ...



జడ్చర్ల//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : మిడ్జిల్ మండల పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకుల కుటుంబాలను మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఇటీవల చోటుచేసుకున్న మరణాలు, ప్రమాదాలు అనారోగ్య ఘటనల నేపథ్యంలో ఆయా కుటుంబాలకు ఆయన వ్యక్తిగతంగా వెళ్లి సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు.మండలంలోని దోనూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూద మల్లయ్య తల్లి దశదిన కార్యక్రమంలో లక్ష్మారెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అదే గ్రామంలో కొద్ది రోజుల క్రితం మృతి చెందిన ఎర్రగోలు వెంకయ్య తల్లి, అలాగే కాలే లింగం తండ్రి మృతికి సంబంధించిన విషయమై వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా పార్టీ ముఖ్య నాయకులు నరేష్ గౌడ్ తమ్ముడు ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంగలి ఆంజనేయులు కుమార్తెకు ఇటీవల బ్రెయిన్ ఆపరేషన్ జరగడంతో ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు.తదుపరి మల్లాపూర్ గ్రామంలో అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందిన పట్నం నారాయణ కుటుంబ సభ్యులను కలుసుకుని వారి బాధను పంచుకున్నారు.ఈ కష్ట కాలంలో పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల వెంట ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ పనుల్లో పెను ప్రమాదం నుంచి బయటపడ్డ అసిస్టెంట్ లైన్‌మన్....



ఓదెల//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో విద్యుత్ మరమ్మతు పనుల సమయంలో జరిగిన ప్రమాదంలో అసిస్టెంట్ లైన్‌మన్ సందే మధుకర్ ప్రాణాపాయం నుంచి బయట పడ్డాడు. విద్యుత్ పనులు నిర్వహిస్తున్న సమయంలో పోల్‌పై నుంచి కింద పడిపోవడంతో అతడికి తీవ్ర గాయాలు అయినట్లు విద్యుత్ శాఖ పోత్కపల్లి ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు బాధితుడిని హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ అపోలో ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు చెప్పారు.ప్రమాదంలో మధుకర్ కుడి చేయి భుజానికి బలమైన గాయం అయినప్పటికీ ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. పెద్ద ప్రమాదం తప్పడంతో సహచరులు, కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విధుల్లో ఉన్న ఆపరేటర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని వారు ఆరోపిస్తున్నారు. గతంలో ఇందుర్తి గ్రామంలో కూడా ఇదే ఆపరేటర్ కారణంగా ప్రమాదం జరిగిందని గుర్తు చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం అధికారుల పర్యవేక్షణ లోపాన్ని స్పష్టంగా చూపుతోందని గ్రామస్తులు అంటున్నారు.విద్యుత్ పనుల సమయంలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలని, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా కఠిన పర్యవేక్షణ ఉండాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు.

## 21వ వార్డులో కాంగ్రెస్ ప్రచారానికి ఊపు...

### మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు...



పెద్దపల్లిటౌన్//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ఈనెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో పెద్దపల్లి మున్సిపాలిటీ 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నూగిళ్ళ మల్లయ్యకు మద్దతుగా పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు గడప గడపకు వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి నూగిళ్ళ మల్లయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ఓటర్లను అభ్యర్థించారు. నూగిళ్ళ మల్లయ్య ప్రజల మధ్య మంచి పేరు కలిగిన నాయకుడని, రాజకీయ జీవితంలో పలు పర్యాయాలు విజయాలు సాధించిన అనుభవం ఉన్న వ్యక్తిగా ఆయనకు ప్రజల్లో విశేషమైన ఆదరణ ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నూగిళ్ళ మల్లయ్య కౌన్సిలర్‌గా గెలిస్తే 21వ వార్డును మరింత సుందరంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తే పట్టణ అభివృద్ధికి మరింత వేగం వస్తుందని, ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యతాయుత పాలన అందిస్తామని ఆయన అన్నారు.ఈనెల 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి....

### మిరప, వేరుశనగ పంటలపై అవగాహన కార్యక్రమం...



వెల్దుర్తి//ఫిబ్రవరి 07 ఆకాంక్ష : వెల్దుర్తి మండలం రామళ్లకోట గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ఆర్. అక్బర్ భాషా ముఖ్య పాత్ర పోషిస్తూ రైతులకు పలు కీలక సూచనలు అందించారు.ఈ సందర్భంగా కేవీకే, బనవాసి కార్యక్రమ సమన్వయకర్త మరియు శాస్త్రవేత్త డాక్టర్ కె. రాఘవేంద్ర మిరప పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న రసం పీల్చే పురుగులు, వైరస్ తెగుళ్ల నియంత్రణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మిరప పంటను అనువైన సమయంలోనే నాటాలని, అధిక ఉష్ణోగ్రతల సమయంలో సాగు చేయవద్దని సూచించారు. అలాగే పంట కోత పూర్తైన తరువాత ప్రతి రైతు లోతు దుక్కులు చేయడం అవసరమని తెలిపారు.వేరుశనగ పంటకు పూత దశలో ఎకరానికి 200 కిలోల చొప్పున జిప్సం వాడాలని సూచించారు. జిప్సం వాడడం వల్ల గింజలో నూనె శాతం పెరిగి దిగుబడి గణనీయంగా పెరుగుతుందని వివరించారు. రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి పద్ధతిని అనుసరించాలని సూచించారు.సమగ్ర సస్యరక్షణ చర్యల్లో భాగంగా లింగాకర్షణ బుట్టలు, జిగురు అట్టలు, వేప నూనె పిచికారీ వంటి పద్ధతులను పాటించడం ద్వారా చీడపీడలను నియంత్రించవచ్చని తెలిపారు. ఉద్యాన పంటలైన మిరప, అరటి పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా వివరణ ఇచ్చారు.ఉద్యానవనాధికారి శ్రీ నరేష్ కుమార్ రెడ్డి గారు పూలు, పండ్లు, కూరగాయల పంటలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను రైతులకు తెలియజేశారు. వ్యవసాయ శాఖ ద్వారా ఎఫ్ఎంఎస్ పథకం కింద ఉచితంగా పంపిణీ చేసిన వేరుశనగ విశిష్ట రకం (టీ సీ జీ యస్1694) పంట పొలాలను పరిశీలించగా, రైతులు దిగుబడి ఆశాజనకంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. అక్బర్ భాషా ముందుండి సమన్వయం చేసి రైతులకు ఉపయోగకరమైన మార్గదర్శకత్వం అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. రాఘవేంద్ర గారు శాస్త్రవేత్త, కేవీకే బనవాసి ఆర్. అక్బర్ భాషా మండల వ్యవసాయ అధికారి, వెల్దుర్తి నరేష్ కుమార్ రెడ్డి ఉద్యానవనాధికారి, వెల్దుర్తి వ్యవసాయ విస్తరణ అధికారులు అజయ్ భార్గవ్, సంధ్యా రాణి, ఉదయ్ రైతు సేవా కేంద్రం సిబ్బంది తనూజ మరియు రైతులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com